


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 136 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం - 06 - జులై - 2026 | వెల రూ. 5 /-



# మెట్రో ప్రాజెక్టులపై రేవంత్ రెడ్డి స్పీడ్..

- కేంద్ర మంత్రి మనోహర్ లాల్‌కు లేఖ

- హైదరాబాద్ మెట్రో స్వాధీనంపై కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- ఫేజ్-1 టేకోవర్, ఫేజ్-2 విస్తరణపై ఎస్బీఐ క్యాప్స్‌తో అధ్యయనం చేయించాలని విజ్ఞప్తి
- ప్రక్రియ ఆలస్యం వల్ల నిర్వహణలో అనిశ్చితి, వ్యయం పెరుగుతుందని ఆందోళన
- జూన్ 24 సమావేశంలో కుదిరిన అంగీకారాన్ని అమలు చేయాలని కోరిన సీఎం

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్‌కు ఆదివారం ఆయన ఒక లేఖ రాశారు. మెట్రో ఫేజ్-1 స్వాధీనానికి వీలుగా దాని విలువను లెక్కించేందుకు, అలాగే ఫేజ్-2 ఆర్థిక నిర్మాణాన్ని పరిశీలించేందుకు ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్ (SBI CAPS)కు తక్షణమే బాధ్యతలు అప్పగించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. ఫేజ్-1 స్వాధీన ప్రక్రియ సుదీర్ఘంగా సాగడం వల్ల ప్రాజెక్టు నిర్వహణలో రోజువారీ సవాళ్లు, అనిశ్చితి నెలకొంటున్నాయని సీఎం తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ జాప్యం ఫేజ్-2 డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ఏర్పాట్లపై ప్రభావం చూపుతోంది. దీనివల్ల ప్రాజెక్టు అమలు ఆలస్యమై, కాలాతీతం కావడం వల్ల ఫేజ్-2 వ్యయం ....

2

# వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్ కు అప్పగించండి నీరు అందించి చూపిస్తాం

## - కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన కేటీఆర్ బృందం

పర్యటనను అడ్డుకునేందుకు పోలీసుల యత్నం, చోటు చేసుకున్న ఉద్రిక్తత

లక్ష క్యూసెక్కుల గోదావరి నీటిని ప్రభుత్వం వృథా చేస్తోందని కేటీఆర్ ఆరోపణ

చేతకాకపోతే వారం రోజులు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించాలని సవాల్

ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌కు వెళుతున్న కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌ను పోలీసులు పలుచోట్ల అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం జరిగింది. కాళేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించుకుని బీఆర్ఎస్ నేతలు .....

2

## తెలంగాణలో పెన్షన్ల స్కామ్‌కు చెక్.. 3 లక్షల మంది అర్హులకు కొత్తగా ఆసరా!



- తెలంగాణలో భారీ పెన్షన్ల కుంభకోణం గుర్తింపు
- లక్ష మంది అనర్హులు, మృతుల పేర్లతో డబ్బు డ్రా చేస్తున్నట్లు వెల్లడి
- అనర్హులను తొలగించి, వారి స్థానంలో కొత్తవారికి అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 3 లక్షల మందికి పెన్షన్ల మంజూరుకు నిర్ణయం
- ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వ నిర్ణయంతో ఊరట

2

# ఖమేనీ అంత్యక్రియలు..

## తండ్రి శవపేటిక చూసి భోరున విలపించిన కుమారులు!

- ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో హతమైన ఇరాన్ అధినేత ఖమేనీ
- అంత్యక్రియల కోసం టెహ్రాన్ వీధుల్లోకి లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు
- అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా మిన్నంటిన నినాదాలు
- కార్యక్రమాలకు దూరంగా కొత్త అధినేత మొజ్తబా ఖమేనీ
- యుద్ధం కారణంగా వాయిదా పడి ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమాలు



**నేటి శుభోదయ, డెస్క్ :** అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హతమైన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు టెహ్రాన్‌లో కొనసాగుతున్నాయి. ఆదివారం లక్షలాది మంది ప్రజలు టెహ్రాన్ వీధుల్లోకి, గ్రాండ్ మొసల్లా కాంప్లెక్స్‌లోకి తరలివచ్చి తమ ప్రియతమ నేతకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా "డెత్ టు అమెరికా", "డెత్ టు ఇజ్రాయెల్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. జులై 4న ప్రారంభమైన ఈ అంత్యక్రియల కార్యక్రమాలు ఆరు రోజుల

2

## భారత శాస్త్రవేత్తల ఘనత.. ప్రయోగశాలలో కృత్రిమ 'మాయ' సృష్టి




- ఐఐటీ బాంబే, ఐసీఎంఆర్ పరిశోధకుల కీలక ఆవిష్కరణ
- ప్రయోగశాలలో 'ప్లాసెంటా ఆన్ చిప్' రూపకల్పన
- గర్భిణులకు ఇచ్చే మందుల భద్రతపై అధ్యయనానికి మార్గం సుగమం
- జంతు ప్రయోగాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడనున్న నమూనా
- గర్భధారణ సమస్యలపై పరిశోధనలకు ఎంతో ప్రయోజనకరం

2

## కన్నెపల్లి పర్యటన

### కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు



- కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యటనకు బయలుదేరిన కేటీఆర్
- జనగామ జిల్లా పెంబర్తి వద్ద కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు
- భారీ కాన్వాయ్‌కు అనుమతి లేదంటూ పోలీసుల అభ్యంతరం
- కేటీఆర్, బీఆర్ఎస్ నేతలతో పోలీసుల స్వల్ప వాగ్వాదం
- చర్చల తర్వాత కేటీఆర్ పర్యటనకు అనుమతి

2

# గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేసిన కేంద్రం




- సహజవాయువు సరఫరాపై అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేత
- హర్మూజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి 9న ఈ ఆంక్షలు విధింపు
- తాజా నిర్ణయంతో పరిశ్రమలు, గ్యాస్ వినియోగదారులకు ఉపశమనం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** సహజవాయువు సరఫరాపై విధించిన అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. పశ్చిమాసియా నుంచి హర్మూజ్ జలసంధి ద్వారా ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) రవాణా తిరిగి సాధారణ స్థితికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు 'నేచురల్ గ్యాస్ (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026'ను సవరించినట్లు తెలిపింది.

2




2

## ప్రేమ కోసం సరిహద్దు దాటాడు..

పాక్ యువకుడిని మానవత్వంతో వెనక్కి పంపిన భారత సైన్యం

# హర్మూజ్ లో ప్రయాణించే నౌకలకు రుసుం..

## మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!

- హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై సేవా రుసుం వసూలు చేయనున్న ఇరాన్
- అమెరికాతో కుదిరిన 60 రోజుల ఉచిత ప్రయాణ గడువు ముగిశాక ఈ నిర్ణయం అమలు
- ఇవి టోల్ ఫీజులు కావని, భద్రతా సేవల కోసమే వసూలు చేస్తున్నామని వెల్లడి

**నేటి శుభోదయ, డెస్క్ :** ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న 60 రోజుల ఉచిత ప్రయాణ ఒప్పందం ముగిసిన తర్వాత ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కష్టకాలంలో తమకు మద్దతుగా నిలిచిన స్నేహపూర్వక దేశాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపింది. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దొల్‌రెజా రహ్మానీ ఫజ్లీ .....

2



## మెట్రో ప్రాజెక్టులపై రేవంత్ రెడ్డి స్పీడ్..

**మొదటిపేజీ తరువాయి..**
పెరిగే ప్రమాదం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. జూన్ 24న ఢిల్లీలో కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డిల సమక్షంలో మంత్రి మనోహర్ లాల్‌తో జరిగిన చర్చలను రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆ సమావేశంలో, మెట్రో ఫేజ్-1 స్వాధీనం, దాని అధిక వడ్డీ రుణాల రిఫైనాన్సింగ్‌తో పాటు ఫేజ్-2 విస్తరణకు నిధుల సమీకరణపై అధ్యయనం చేసే బాధ్యతను ఎస్బీఐ క్యాప్స్‌కు అప్పగించాలని అంగీకారం కుదిరిందని తెలిపారు. సమావేశం జరిగి చాలా కాలం గడిచినా, ఎస్బీఐ క్యాప్స్‌కు ఇప్పటికీ బాధ్యతలు అప్పగించలేదని, విధి విధానాలు ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయలేదని సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ సమన్వయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించిందని గుర్తు చేశారు. ఢిల్లీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేసి, ఫేజ్-1 స్వాధీన ప్రక్రియను పూర్తి చేసి, ఫేజ్-2 విస్తరణకు మార్గం సుగమం చేసేలా చూడాలని కోరారు. ఇదే అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కూడా సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాసి, సంబంధిత మంత్రిత్వ శాఖలతో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రేమ కోసం సరిహద్దు దాటాడు..

### పాక్ యువకుడిని మానవత్వంతో వెనక్కి పంపిన భారత సైన్యం

**మొదటిపేజీ తరువాయి..**
సోషల్ మీడియాలో పరిచయమైన యువతిని కలిసేందుకు, పూర్వీకుల ఆస్తిని దక్కించుకునేందుకు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) దాటి భారత్‌లోకి ప్రవేశించిన పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ (పీఓజేకే) యువకుడిని భారత సైన్యం తిరిగి పాకిస్థాన్‌కు అప్పగించింది. మానవతా దృక్పథంతో వ్యవహరించిన సైన్యం, విచారణ అనంతరం అతడిని సురక్షితంగా వెనక్కి పంపింది. వివరాల్లోకి వెళితే.. పీవోజేకేకు చెందిన జీషన్ మీర్ (22) అనే యువకుడికి కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా తులవారి గ్రామానికి చెందిన ఇరమ్ బానో అనే యువతితో స్నాప్‌చాట్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కొద్దికాలానికే బలమైన బంధంగా మారింది. ఇదే సమయంలో తన పూర్వీకులు ఇరమ్ బానో నివసిస్తున్న గ్రామానికే చెందినవారని జీషన్ తెలుసుకున్నాడు. కుటుంబ ఆర్థిక బాధ్యతలు, జీవనోపాధి కోసం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న జీషన్, తన సమస్యలను బానోతో పంచుకున్నాడు. దీంతో సరిహద్దు దాటి తన గ్రామానికి వచ్చేయమని ఆమె సలహా ఇచ్చింది. ఇద్దరూ కలిసి ఒక ప్రణాళిక రచించారు. దాని ప్రకారం జీషన్ సరిహద్దు దాటి నేరుగా సైన్యానికి లొంగిపోవాలి. చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించినందుకు విధించే శిక్షను అనుభవించి, విడుదలైన తర్వాత గ్రామంలోని తన పూర్వీకుల ఆస్తిపై చట్టబద్ధంగా హక్కు సంపాదించి అక్కడే స్థిరపడాలి. ఈ ప్రణాళికతో మే 31న సరిహద్దు దాటుతుండగా భారత సైన్యం జీషన్‌ను పట్టుకుంది. విచారణలో భాగంగా జీషన్ చెప్పిన విషయాలను నిర్ధారించుకోవడానికి అధికారులు ఇరమ్ బానోను పిలిపించారు. జీషన్‌ను ఇక్కడే ఉండనివ్వాలని ఆమె అధికారులను అభ్యర్థించింది. ఈ కథనంపై భద్రతా ఏజెన్సీలు క్షుణ్ణంగా దర్యాప్తు చేసి, దీని వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని నిర్ధారించుకున్నాయి. అనంతరం అతడిని తిరిగి పంపాలని నిర్ణయించాయి. ఈ క్రమంలో నిన్న మధ్యాహ్నం 12:24 గంటలకు కమాన్ అమన్ సేతు వద్ద జీషన్‌ను పాక్ సైనిక అధికారులకు అప్పగించినట్లు శ్రీనగర్‌కు చెందిన చినార్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపింది. భారత్‌లో ఉన్నంతకాలం జీషన్‌ను గౌరవంగా, దయతో చూసుకున్నామని, ఇది భారత సైన్యం యొక్క వృత్తిపరమైన నిబద్ధతకు, మానవతా విలువలకు నిదర్శనమని సైన్యం పేర్కొంది.

## భారత శాస్త్రవేత్తల ఘనత.. ప్రయోగశాలలో కృత్రిమ 'మాయ' సృష్టి

**మొదటిపేజీ తరువాయి..** భారత వైద్య పరిశోధన రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఐఐటీ బాంబే పరిశోధకులు, ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్స్ హెల్త్ (NIRWoH) సహకారంతో దేశీయంగా "ప్లాసెంటా ఆన్ చిప్" అనే పరికరాన్ని విజయవంతంగా అభివృద్ధి చేశారు. గర్భధారణ సమయంలో తల్లికి, గర్భస్థ శిశువుకు మధ్య వారధిగా పనిచేసే మానవ మాయ (ప్లాసెంటా) పనితీరును ఇది ప్రయోగశాలలో అనుకరిస్తుంది. ఈ సూక్ష్మ పరికరం నిర్మాణం చాలా సరళంగా ఉంటుంది. ఇందులో రెండు గదుల వంటి నిర్మాణం ఉండి, మధ్యలో ఒక పొర ఉంటుంది. ఒకవైపు మానవ మాయ కణాలను, మరోవైపు రక్తనాళాల కణాలను పెంచుతారు. దీని ద్వారా తల్లి నుంచి బిడ్డకు పోషకాలు, ఆక్సిజన్ ఎలా వెళ్తాయో, వ్యర్థాలు ఎలా బయటకు వస్తాయో అధ్యయనం చేయవచ్చు. హార్మోన్ల ఉత్పత్తి, ఔషధాల రవాణా వంటి కీలక ప్రక్రియలను ఈ పరికరం విజయవంతంగా నమూనా చేయగలిగింది. గర్భధారణ సమయంలో మాయపై నేరుగా పరిశోధనలు చేయడం నైతికంగా, భౌతికంగా చాలా కష్టం. ఈ నేపథ్యంలో, జంతువులపై ప్రయోగాలకు బదులుగా మానవ సంబంధిత నమూనాతో అధ్యయనం చేసేందుకు ఈ ఆవిష్కరణ ఎంతగానో ఉపయోగపడుతుంది. గర్భిణులకు ఇచ్చే మందులు గర్భస్థ శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ముందుగానే అంచనా వేయడానికి, తద్వారా సురక్షితమైన చికిత్సలు అందించడానికి ఇది దోహదపడుతుంది. గర్భధారణలో ఎదురయ్యే సమస్యలపై లోతైన పరిశోధనలకు కూడా మార్గం సుగమం చేస్తుంది. ఐఐటీ బాంబేకి చెందిన ప్రొఫెసర్ అభిజిత్ మజుందార్, ఐసీఎంఆర్-ఎన్ఐఆర్‌డబ్ల్యూహెచ్‌కు చెందిన ప్రొఫెసర్ దీపక్ మోదీ ఈ పరిశోధనకు నేతృత్వం వహించారు. ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'బయోఫ్యాబ్రికేషన్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేసిన కేంద్రం

**మొదటిపేజీ తరువాయి..** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సరఫరా సంస్థలు 'ఫోర్స్ మేజర్' ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, ఈ ఏడాది మార్చి 9న కేంద్రం అత్యవసర నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దేశీయ గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని గృహ అవసరాల (పీఎన్‌జీ), రవాణా రంగం (సీఎన్‌జీ), ఎల్పీజీ ఉత్పత్తి, ఎరువుల కర్మాగారాల వంటి కీలక రంగాలకు మాత్రమే కేటాయించింది. పెట్రోకెమికల్స్, విద్యుత్ ప్లాంట్ల వంటి ప్రాధాన్యత లేని రంగాలకు సరఫరాలో కోతలు విధించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు, శాంతి చర్చలు జరుగుతుండటంతో పరిస్థితులు చక్కబడ్డాయని, సముద్ర మార్గంలో రవాణా సాధారణ స్థితికి చేరుకుందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందుకే, అత్యవసర చర్యలు ఇక అవసరం లేదని పేర్కొంది. సంక్షోభ సమయంలో విధించిన మూడు అత్యవసర నిబంధనల్లో ఇది చివరిది. ఇప్పటికే రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలన్న ఆదేశాలను, బల్క్ డీజిల్ అమ్మకాలపై ఆంక్షలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. తాజా నిర్ణయంతో పరిశ్రమలు, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు, ఇతర వినియోగదారులపై ఒత్తిడి తగ్గనుంది. ఇకపై గ్యాస్ కేటాయింపులు సాధారణ వాణిజ్య ఒప్పందాల ప్రకారం కొనసాగుతాయి.

## వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్ కు అప్పగించండి నీరు అందించి చూపిస్తాం

**మొదటిపేజీ తరువాయి..**
పంప్‌హౌస్ వైపునకు దూసుకెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైందని, అందుకే తమ పర్యటనను అడ్డుకుంటోందని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి పోతుంటే, ఎగువన ఉన్న మిడ్ మానేరు, కాళేశ్వరం సహా ఏ రిజర్వాయర్‌లోనూ నీరు లేదని అన్నారు. దీంతో రైతులు విత్తనాలు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు ఆన్ చేస్తే తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుంది. మాజీ సీఎం కేసీఆర్ ఆ విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించండి, రైతులకు నీరందిస్తాం" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రైతులకు నీళ్లిస్తే యూరియా, మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే సీఎం కావాలనే నీటిని వృథా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, తమను అడ్డుకోవడం ద్వారా తన అసమర్థతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించేందుకు కేటీఆర్ ఈ పర్యటన చేపట్టారు. సుమారు 40 కార్లతో కూడిన కాన్వాయ్‌ను వరంగల్ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని చెప్పగా, కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాసేపు వాగ్వాదం అనంతరం కాన్వాయ్ ముందుకు సాగింది.

## తెలంగాణలో పెన్షన్ల స్కామ్‌కు చెక్.. 3 లక్షల మంది అర్హులకు కొత్తగా ఆసరా..!

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో అర్హులైన నిరుపేదలకు అండగా ఉండాల్సిన సామాజిక భద్రతా పెన్షన్ల వ్యవస్థలో ఏళ్లుగా జరుగుతున్న భారీ దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. సంక్షేమ ఫలాలు దుర్వినియోగం కాకుండా చూడాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగుచూశాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా అనర్హులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పెన్షన్లు పొందుతున్నట్లు అధికారికంగా నిర్ధారించారు. మరింత దారుణమైన విషయం ఏమిటంటే.. కొన్నేళ్ల క్రితం మరణించిన లబ్ధిదారుల పేర్లను జాబితా నుంచి తొలగించకుండా, వారి స్థానంలో కొందరు అక్రమార్కులు అధికారుల కళ్లుగప్పి నెలనెలా డబ్బులు డ్రా చేస్తున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ఈ భారీ అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతను ఆయుధంగా ప్రయోగించింది. లబ్ధిదారులు జీవించి ఉన్నారో లేదో నిర్ధారించే 'లైఫ్ అథెంటికేషన్' ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరి చేయడంతో దొంగ పెన్షన్ల దందా బట్టబయలైంది. ఈ డిజిటల్ వెరిఫికేషన్ ద్వారా మరణించిన వారి వివరాలు, ఇతర అనర్హుల సమాచారం స్పష్టంగా వెల్లడైంది. దీంతో తక్షణమే స్పందించిన ఉన్నతాధికారులు, గుర్తించిన లక్ష మంది అనర్హుల పేర్లను లబ్ధిదారుల జాబితా నుంచి శాశ్వతంగా తొలగించాలని తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రక్షాళనతో ప్రభుత్వ ఖజానాకు ప్రతి నెలా వృథాగా పోతున్న కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా కానుంది. అయితే, అనర్హుల తొలగింపు ద్వారా మిగిలే నిధులను నిజమైన లబ్ధిదారులకే అందించాలని ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2 లక్షల మంది అర్హులకు పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రక్రియ కొనసాగుతుండగా, దానికి అదనంగా తాజాగా గుర్తించిన లక్ష మంది అనర్హుల స్థానంలో మరో లక్ష మంది కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో మొత్తం 3 లక్షల మంది నిరుపేదలకు కొత్తగా ఆర్థిక భద్రత లభించనుంది. ఇందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు, నిధుల సర్దుబాటుపై రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, దివ్యాంగుల్లో సరికొత్త ఆశలు చిగురించాయి. ప్రస్తుతం గ్రామ, వార్డు స్థాయిల్లో అర్హులను గుర్తించే సర్వే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అర్హుల వడపోత ప్రక్రియ తుది దశకు చేరుకుందని, త్వరలోనే లబ్ధిదారుల తుది జాబితాను అధికారికంగా విడుదల చేసి, కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సచివాలయ ఉన్నత వర్గాలు వెల్లడించాయి.

## కన్నెపల్లి పర్యటన : కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు

**మొదటిపేజీ తరువాయి..** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌కు జనగామ జిల్లాలో పోలీసుల నుంచి అడ్డంకి ఎదురైంది. కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యటనకు భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన ఆయనను పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం కేటీఆర్ తన పర్యటనలో భాగంగా భారీ సంఖ్యలో వాహనాలతో కూడిన కాన్వాయ్‌తో కన్నెపల్లికి బయలుదేరారు. అయితే, ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని పోలీసులు పెంబర్తి వద్ద వాహనాలను నిలిపివేశారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కేటీఆర్ జోక్యం చేసుకుని, తన కాన్వాయ్‌లోని అన్ని వాహనాలను అనుమతించాల్సిందేనని పట్టుబట్టారు. కాన్వాయ్‌ను నిలిపివేయడంపై ఆయన పోలీసు అధికారులతో మాట్లాడారు. కొద్దిసేపటి చర్చల తర్వాత పోలీసులు వెనక్కి తగ్గడంతో, కేటీఆర్ కాన్వాయ్ యథావిధిగా కన్నెపల్లి పంప్‌హౌస్ వైపు తన పర్యటనను కొనసాగించింది.



## ఖమేనీ అంత్యక్రియలు.. తండ్రి శవపేటిక చూసి భోరున విలపించిన కుమారులు!

**నేటి శుభోదయ, డెస్క్ :** టెహ్రాన్‌లో జరిగిన ప్రార్థనల్లో ఖమేనీ ముగ్గురు కుమారులు మోస్తఫా, మీసమ్, మసౌద్‌తో పాటు ఉన్నతాధికారులు, సైనిక ప్రముఖులు పాల్గొన్నారు. తండ్రి శవపేటికను చూసి కుమారులు కన్నీటిపర్యంతమయ్యారు. 36 ఏళ్లు ఇరాన్‌ను పాలించిన ఖమేనీ, ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఇరాన్ యుద్ధంలో జరిగిన తొలి దాడుల్లో తన కుటుంబ సభ్యులతో సహా హతమయ్యారు. యుద్ధం కారణంగా మార్చిలో జరగాల్సిన ఈ కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. ప్రస్తుతం అమలవుతున్న కాల్పుల విరమణ నేపథ్యంలో వీటిని తిరిగి ప్రారంభించారు. అయితే, ఖమేనీ రెండో కుమారుడు, ఆయన తర్వాత ఇరాన్ మూడో సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ ఈ కార్యక్రమాలకు హాజరు కాలేదు. ఫిబ్రవరిలో జరిగిన దాడుల్లో ఆయన గాయపడినట్లు, భద్రతా కారణాల దృష్ట్యా ఆయన బయటకు రావడం లేదని తెలుస్తోంది. ఇజ్రాయెల్ మళ్లీ దాడి చేయవచ్చనే ఆందోళనల నడుమ ఆయన కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారు. ఈ అంత్యక్రియలు ఇస్లామిక్ రిపబ్లిక్ పాలన కొనసాగింపును, ఐక్యతను చాటే రాజకీయ ప్రదర్శన అని విశ్లేషకులు భావిస్తున్నారు. పటిష్ఠ భద్రత నడుమ జరుగుతున్న ఈ కార్యక్రమాలకు పలు దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. రానున్న రోజుల్లో మరిన్ని ఊరేగింపుల తర్వాత మషద్‌లోని ఇమామ్ రెజా పుణ్యక్షేత్రంలో ఖమేనీ భౌతిక కాయాన్ని ఖననం చేయనున్నారు.

## హర్మూజ్ లో ప్రయాణించే నౌకలకు రుసుం..

### మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!

**మొదటిపేజీ తరువాయి..** శనివారం బీజింగ్‌లో జరిగిన వరల్డ్ పీస్ ఫోరంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ రుసుములను టోల్ ఫీజుగా పరిగణించరాదని, నౌకల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవలు అందించినందుకు మాత్రమే వసూలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కొత్త ఏర్పాట్ల కోసం ఒమన్‌తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. "హర్మూజ్ మా ప్రాదేశిక జలాల్లో భాగం కాబట్టి, మేము కచ్చితంగా సేవా రుసుములను వసూలు చేస్తాం" అని ఆయన అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరింది. ఇందులో భాగంగా 60 రోజుల పాటు హర్మూజ్ జలసంధిలో నౌకల ఉచిత ప్రయాణానికి జూన్ మధ్యలో ఒప్పందం కుదిరింది. అయితే, ఈ జలసంధిలో ఎలాంటి రుసుములను అంగీకరించబోమని, అంతర్జాతీయ నౌకాయానానికి స్వేచ్ఛగా అందుబాటులో ఉండాలని అమెరికా వాదిస్తోంది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ధరలు పెరిగాయి. కాల్పుల విరమణ తర్వాత రాకపోకలు పునః ప్రారంభమయ్యాయి. ఇరాన్ తాజా నిర్ణయం ప్రపంచ షిప్పింగ్ ఖర్చులు, చమురు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అంతర్జాతీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కుల పంపిణీ



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
ఈరోజు సిరికొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి, ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఐదుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది.

నందికొండ రాజయ్య: రూ. 44,000/-
బోయిడి లింబవ్వ: రూ. 16,500/-
కనుగందుల నిహారిక: రూ. 14,500/-
కానపురం కిషోర్: రూ. 13,500/-
లక్కం రాజలింగం: రూ. 13,000/-

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేగం సాయన్న రాజేందర్ గౌడ్ సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాము మొట్టల గ్రామ శాఖ అధ్యక్షులు దిగంబర్ కాంగ్రెస్ నాయకులు చిట్యాల రవిశంకర్ సలీం. రమేష్. రామస్వామి గౌడ్ కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు. ఆపద సమయంలో తమకు ఆర్థికంగా అండగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే భూపతి రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంపీ వద్దిరాజు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గంగుల తదితర ప్రముఖులతో కలిసి కన్నేపల్లి సందర్శన



**హైదరాబాద్, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు కన్నేపల్లి (కాళేశ్వరం) పంప్ హౌస్ పరిశీలనకు ఆదివారం పార్టీ ప్రముఖ నాయకులతో కలిసి బయలుదేరారు. దీనికి ముందు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్,ఏ.జీవన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి,వీ.సతీష్ కుమార్, పార్టీ నాయకులు చిరుమళ్ల రాకేష్, హరీష్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితర ప్రముఖులు కేటీఆర్ నివాసానికి చేరుకుని తేనీరు సేవించారు.

## ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ రాజకీయ కుట్ర

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఎస్సీ వర్గీకరణ పేరుతో మోడీ బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తుందని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ మోడీ బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు రేపుతుందని, మాలల పట్ల చిన్న చూపు చూస్తూ మాల సామాజిక వర్గాన్ని అణచివేసేందుకు కుట్ర చేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నామమాత్రంగా అమలు చేస్తున్నాయని, రెండు తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి లు 59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలలను తడి గుడ్డతో గొంతులు కోస్తుందని ఆరోపించారు. సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు అని మోడీ బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు.దళితుల ఐక్యతపై కుట్ర చేయటం మానుకోవాలని, మాల వర్గం పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరైనది కాదని పేర్కొన్నారు.మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకూడదని, పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణం అన్నారు.తప్పు జాతి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వాసంగా లేరన్న విషయాన్ని






ప్రతి ఒక్కరు గమనించాలని, దీనిని ఎదుర్కొనేందుకు మాలలు సిద్ధంగా ఉండాలని, తమ జాతి ఉనికిని కాపాడుకోవడం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జా శరత్ మోహన్ దాసరి రమేష్, బీరం సతీష్ కుమార్, , పలిగిరి కనకరాజు,వేచల దారా నూకరాజు, లింగాల రవికుమార్, వీరభద్రం,కామా ప్రభాకర్, అమ్మడాల ఉపేంద్ర కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి





**ఖమ్మం, నేటి శుభోదయ :**
జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహ ల ంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలిపూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కి ఇద్దరు మల్లెమడుగు విద్యార్థినీలు ఎంపిక





**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఆదివారం సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం నందు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్షిప్ సెలక్షన్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థినిలు ఎస్కే సుహానా అండర్12 ఇయర్స్ లాంగ్ జంప్, జి నందిని అండర్14 ఇయర్స్ ట్రైత్లిన్ విభాగాలలో జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచి జులై 12 న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి ఆథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్ కే సువాన గత సంవత్సరం అండర్ టెన్ ఇయర్స్ లాంగ్ జంప్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైందని జి నందిని అండర్ 14 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికైందని వారు తెలియ జేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సుహానా నందినిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి గ్రామ పెద్దలు నూకారపు వెంకటేశ్వరరావు, భోజెడ్ల సూర్యం, మనోజ్, పాఠశాల పిడి తదితరులు ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్ కాలంలో జాతీయస్థాయికి ఎదగాలని కోరారు.

## మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి
- రేషన్ షాపుల్లో 14 రకాల సరుకులు పంపిణీ చేయాలి
- ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి బండి పద్మా




**వైరా, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ అమలు చేయాలని, ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి డిమాండ్ చేశారు. స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగిన ఐద్వా వైరా డివిజన్ కమిటీ సమావేశంలో ఐద్వా సీనియర్ నాయకురాలు అమరజీవి మాణికొండ సూర్యవతి చిత్రపటానికి మాచర్ల భారతి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. మహిళలకు నేలకు 2500 ఆర్థిక సహాయం, వివాహ సమయంలో తులం బంగారం, డిగ్రీ చదువుతున్న విద్యార్థినీలకు స్కూటీలు పంపిణీ తదితర హామీలను వేంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా అద్యక్ష, కార్యదర్శులు మేరుగు రమణ, బండి పద్మ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని, ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం, విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల వలన పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తున్నాయని, మహిళల్లో పోషకాహార లోపం, రక్తహీనత సమస్యలు అధికంగా ఉన్నాయని, రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ చేయాలని కోరారు. ఐద్వా డివిజన్ కమిటీ సభ్యురాలు తోట కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మన్నెపల్లి పద్మా, ఆరెంపుల మణి, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి సన్నాహాలు



**వైరా , నేటి శుభోదయ :**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4 వార్డుల కు సంబంధించి కులాలకు అతీతంగా అన్ని కులాల వారు 2 వార్డ్ లోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా చెరువు సమీపంలో ఉన్న 130 సంవత్సరాలు చరిత్ర కలిగిన పురాతన ముత్యాలమ్మ తల్లి విగ్రహానికి ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. అలాంటి పురాతన చరిత్ర కలిగిన ముత్యాలమ్మ తల్లి వద్ద గుడిని నిర్మించేందుకు అన్ని కులాల వారి సహకారంతో నూతన నిర్మాణానికి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు వార్డుల ప్రజలు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి గుడి కట్టడానికి అందరం ముందుకు వస్తున్నామని వైరా మున్సిపాలిటీలో చాలామంది గుడి నిర్మాణానికి చేయూతని అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులాలకు అతీతంగా పలు వార్డు లో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై 10 న విద్యాసంస్థల బంద్




**ఖమ్మం, నేటి శుభోదయ :**
విద్యారంగ సమస్యల పరిష్కారానికైప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులును నియంత్రించాలని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10 న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఖమ్మం ఆదివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంగిరి ప్రసాద్ భవన్ లోవామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్ లు మాట్లాడుతూరాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపించడం లేదని విమర్శించారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల మీదున్న ప్రేమ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యాసంస్థల మీద లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం లాలూచీ విధానానికి నిదర్శనం అన్నారు. ఎవరికివారు ఇష్టానుసారంగా వారికి నచ్చిన విధంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. పాఠశాలలో వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని స్టేషనరీ సైతం తమ పాఠశాలలోనే విక్రయిస్తూ విద్యావ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల తీరు కనిపిస్తుందన్నారు. డొనేషన్ల పేరుతో పాటు ఫీజులు అధికంగా వసూలు చేయడంతో పాటు యూనిఫాంలో పుస్తకాలు తమ వద్ద కొనుగోలు చేయాలంటూ తల్లితండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు.10న జరిగే బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి తల్లిదండ్రులు బంద్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు షేక్ నాగుల మేర, మనోజ్, గోపి, వెంకట్ సుకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు త్రినాధ్, పిడిఎస్ యు జిల్లా నాయకులు గాంధీ శ్రీకాంత్, పిడిఎస్ యు జిల్లా నాయకులు హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫామ్స్ తప్పుల్లేకుండా పూర్తి చేయాలి

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు**



**వైరా, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఇచ్చిన ఎన్యూమ రే షన్ ఫామ్స్ ను కట్టా కృష్ణార్జునారావు పరిశీలించారు .అనంతరం కట్టా కృష్ణార్జున రావు మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫామ్స్ ఎలాంటి తప్పుల్లేకుండా ప్రతి కాలాన్ని పూర్తి చేయాలి సూచించారు. ప్రతి ఓటర్ పూర్తి చేసినా ఎన్యుములేషన్ ఫామ్ ను తప్పకుండా సరిచూసుకోవాలి అన్నారు.. 2002లో ఓటరుగా నమోదు అయిన వా రు, ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని, ఏదైన తప్పుగా అనిపిస్తే అధికారులను అడిగి తెలుసుకోవాలనిసూచించారు.కుటుంబ స భ్యుల వివరాలు మ్యాపింగ్ చేసుకుని, పూర్తివివరాలు నిర్ధారణ అయిన తర్వాతే ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరూ ఎస్ ఐ ఆర్ పట్ల జాగ్రత్తగా ఉండాలి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది రాకుండా ఓట్లు పోకుండా చూడాలని కట్టా కృష్ణార్జునురావు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి శ్రీనివాసరావు ,విలా సాగరం నరేష్ ,ఆదురి ప్రేమ్ ,వజినే పల్లి చక్రవర్తి ,వేముల శివకుమార్ ,రాము ,విలాసాగరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలోనూ ముందున్న సీఐ రఘుకుమార్





**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ పట్టణంలో పోలీసు శాఖ విధులను సమర్థంగా నిర్వహిస్తూనే ప్రజా సమస్యల పరిష్కారంలోనూ చురుకుగా వ్యవహరిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘుకుమార్ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల పట్టణంలో రోడ్ల మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు సూచనలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేయాల్సిన పనులను కూడా పోలీసు అధికారులు పర్యవేక్షించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.వికారాబాద్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రఘుకుమార్ కేవలం చట్టం అమలు చేసే అధికారిగానే కాకుండా సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వాటి అమలుపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్ ప్రమాదాలు, రోడ్డు భద్రత వంటి అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కూడా రఘుకుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ప్రధాన రైల్వే గేటు వద్ద తరచూ ఏర్పడే ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేశారు. అలాగే బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలోని ప్రమాదకర మలుపు వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని భద్రతా చర్యలు తీసుకున్నారు.ప్రజలకు దగ్గరగా ఉండే ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు రఘుకుమార్ పెద్దపీట వేశారు. పోలీసులను చూసి భయపడే పరిస్థితి నుంచి పోలీసులపై గౌరవం, నమ్మకం పెరిగేలా వ్యవహరించడం ద్వారా ప్రజలకు చేరువయ్యారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, సమస్యలను ఓర్పుతో విని పరిష్కారానికి కృషి చేయడం వల్ల ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించారు.వికారాబాద్‌లో గతంలో పలువురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు పనిచేసినా, ప్రజలతో మమేకమై పోలీసు విధులతో పాటు సామాజిక బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహిస్తున్న అధికారిగా రఘుకుమార్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే అధికారిగా, సేవా దృక్పథంతో పనిచేసే పోలీసు అధికారిగా ఆయన పేరు వికారాబాద్‌లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పలువురు పేర్కొంటున్నారు.

## జనసేన అగ్రనేత నాగబాబును కలిసిన

### చింతూరు మండల జనసైనికుడు మల్లిపూడి సతీష్



**చింతూరు, నేటి శుభోదయ :**
జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార కమిటీ సమావేశం సందర్భంగా చింతూరు మండల జనసేన నాయకుడు మల్లిపూడి సతీష్, జనసేన అగ్రనేత కోణిదల నాగబాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చింతూరు మండల కమిటీలో పార్టీ కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని మల్లిపూడి సతీష్ విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన నాగబాబు అర్హులైన కార్యకర్తలకు తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు కారణంగా చింతూరు మండలంలో నెలకొన్న ముంపు సమస్యలను సతీష్ నాగబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించేలా కృషి చేస్తానని నాగబాబు పేర్కొన్నట్లు వెల్లడించారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా బిజెపి నాయకులు





**తలకొండపల్లి, నేటి శుభోదయ :** బీజేపీ కార్యకర్త మురళికి ఘన నివాళి: బాధిత కుటుంబానికి బీజేపీ నాయకుల ఆర్థిక సాయం తలకొండ పల్లి:మండల పరిధి లోని వెల్జాల్ గ్రామానికి చెందిన శావుకు మురళి దశదిన కర్మ సందర్భంగా ఆదివారం ఆయనకు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకసప్తప్త కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బాధిత కుటుంబానికి ఆర్థిక అండ:అకాల మరణం చెందిన మురళి కుటుంబాన్ని ఆదుకునేందుకు బీజేపీ నాయకులు ఉదారత చాటుకున్నారు. ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటూ నగదు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఇందులో బీజేపీ నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్ రూ. 3,000, కుమ్మరి శేఖర్ రూ. 2,000, మరియు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రూ. 1,000 చొప్పున మొత్తం ₹6,000 ల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.పెద్ద సంఖ్యలో పాలొన్న నాయకులు:మురళికి నివాళులర్పించిన వారిలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాలొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ శ్రీశైలం గౌడ్, నరసింహ, రిపోర్టర్ విజయ్ యాదవ్,రాము,యాదగిరి, గుంత రవి,ఆంజనేయులు గౌడ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొని, మురళి కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సర్ -2026 కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ప్రక్రియను పరి శీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**భద్రాచలం, నేటి శుభోదయ :** ఖమ్మం మున్సిపల్ పరిధిలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సర్ –2026 కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియలను పరిశీలించి, ప్రతి దశ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని సమీక్షించారు. ఫారాలు నింపే సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, సేకరించిన సమాచారాన్ని యాప్‌లో అప్లోడ్ చేసే సమయంలో కూడా పూర్తి ఖచ్చితత్వం పాటించాలని అధికారులను ఆదేశించారు.ఫారాల్లో లోపాలు లేదా అసంపూర్ణ వివరాలు గుర్తించిన వెంటనే వాటిని సరిదిద్దించి, సరైన సమాచారంతోనే యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఓటరు వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు.ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, మ్యాపింగ్, డిజిటలైజేషన్, యాప్‌లో డేటా అప్లోడ్ ప్రక్రియలో ఎలాంటి అలసత్వం, చిన్నపాటి నిర్లక్ష్యాన్ని కూడా ఉపేక్షించబోమని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. తదనంతరం కమిషనర్ అభిషేక్ అగస్త్య ఫ్రీడమ్ పార్క్, ఎన్ఎస్‌పీ పార్క్‌ను సందర్శించి అక్కడ చేపట్టాల్సిన మొక్కల నాటడం, పార్కుల పునరుద్ధరణ (రెనోవేషన్) పనులను పరిశీలించారు. పార్కుల అభివృద్ధికి అవసరమైన వసతులు, చేపట్టాల్సిన పనులపై





సమగ్ర అంచనాలతో ఎస్టిమేట్ సిద్ధం చేసి వెంటనే తనకు సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

## ట్రాన్స్మిషన్ అసెస్‌మెంట్ సర్వేకు సహకరించండి

**: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు**

**కొత్తగూడెం, నేటి శుభోదయ :**
ఫైలేరియా వ్యాధి నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుల కార్యాలయం, హైదరాబాద్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ట్రాన్స్మిషన్ అసెస్‌మెంట్ సర్వే (టి.ఏ.ఎస్.) ను ఈ నెల 06-07-2026 నుండి 18-07-2026 వరకు నిర్వహించ నున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు తెలిపారు. ఈ సర్వే జిల్లాలోని గంగారం, లంకసాగర్, వేంసూర్, తల్లాడ, ఏన్కూరు , కల్లూరు, చెన్నూరు, బోనకల్, బనిగండ్లపాడు, మాటూరిపేట, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గుర్తించిన 31 గ్రామాలలో నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాలలోని గుర్తించిన గృహాలను సందర్శించి, 20 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో సుమారు 105 మంది అర్హులైన వ్యక్తులకు పరీక్షలు చేసి ఫైలేరియా వ్యాధి సోకిందా లేదా అనే విషయాన్ని నిర్ధారిస్తారు. సర్వే సందర్భంగా ఎంపిక చేసిన ఇంటిలోని అర్హులైన కుటుంబ సభ్యులందరికీ పరీక్షలు నిర్వహించబడతాయి.సర్వేలో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే తగిన చికిత్స అందించడంతో పాటు, వారి నివాస ప్రాంతం, పరిసర ప్రాంతాల్లో దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రత్యేక స్ప్రేయింగ్ కార్యక్రమం కూడా చేపడతామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. ఫైలేరియా నిర్మూలన లక్ష్యాన్ని విజయవంతం చేయాలంటే



ప్రజల సహకారం ఎంతో అవసరమని, సర్వే బృందాలు గృహాలను సందర్శించినప్పుడు పరీక్షలకు సహకరించాలని, ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా ఆరోగ్య సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజల భాగస్వామ్యంతోనే ఫైలేరియా రహిత ఖమ్మం జిల్లాను నిర్మించగలమని, అందరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమానికి సహకరించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు కోరారు.

# కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేసిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం, నల్గొండ, నేటి శుభోదయ :**
కొత్తగూడెం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ముందడుగు పడడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తంచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత గురించి గతంలో ఆయన పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలంగాణలో ఒక శంషాబాద్ నుంచి మాత్రమే విమానాల రాకపోకలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీనికి కొత్తగూడెం సుమారు 300 కిలో మీటర్ల దూరంలో ఉండడం, సింగరేణి బొగ్గు గనులు విస్తారంగా నెలకొనడం, భద్రాద్రి శ్రీసీతారామ చంద్రస్వామి కొలువైన ఈ ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ గురించి ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో లేవనెత్తడం,కేంద్ర ప్రభుత్వానికి,పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుకు నివేదించడం విదితమే. ఈ నేపథ్యంలో విమానాశ్రయం ఏర్పాటుకు అనుకూలమైన స్థలం ఎంపిక బాధ్యతను "రాజ్ టెక్నాలజీస్"కు కేంద్ర ప్రభుత్వం అప్పగించడం జరిగింది.గతంలో పాల్వంచ,దాని చుట్టుపక్కల పలు చోట్ల సర్వే జరిగినా విమానాల రాకపోకలకు అనువైన స్థలాన్ని గుర్తించడం జరుగలేదు.తాజాగా "రాజ్ టెక్నాలజీస్"సంస్థ క్షుణ్ణంగా పరిశీలించి,సర్వే చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి జిల్లా కేంద్రం సమీపాన ఉన్న సుజాతానగర్-సీతంపేట పరిసరాలు అనుకూలమైనవని నిర్ధారించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు స్పందిస్తూ హర్షామోదాలు వ్యక్తం చేశారు, హృదయపూర్వకంగా స్వాగతించారు.కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని,ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తాను తెచ్చిన అంశాలను ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్,ఒడిషా రాష్ట్రాలు సరిహద్దు కలిగి ఉన్న ప్రధాన గమ్యస్థానం అని చెప్పారు."దక్షిణ గంగా" నదిగా పిలుచుకునే గోదావరి ఒడ్డున "దక్షిణ అయోధ్య"గా పేరొందిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి కొలువైన దివ్యక్షేత్రాన్ని, పర్ణశాలను ప్రతినిత్యం వేలాది మంది భక్తులు సందర్శించడం... సింగరేణి బొగ్గు



గనులు విస్తారంగా ఉన్నాయని,జిల్లా కేంద్రం కొత్తగూడెంలో దాని ప్రధాన కార్యాలయం నెలకొని ఉందన్నారు.అలాగే,ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ,నవభారత్,ఐటీసీ,కేటీపీఎస్,బీపీటీఎస్,హెవీ వాటర్ ప్లాంట్, కిన్నెరసాని ప్రాజెక్ట్ ఉండడం తదితర అంశాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.ఈ సానుకూలమైన అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరుతో పాటుగా మామునూరు, ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుల పనులను మరింత వేగవంతం చేయాల్సిందిగా మంత్రి రాంమోహన్ నాయుడును ఆయన కోరారు.అదేవిధంగా ఖమ్మం-కొత్తగూడెం-పాల్వంచ-భద్రాచలం రోడ్డును ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బస్తర్, మరోవైపు ఒడిషాలోని మల్కన్ గిరి వరకు 4 లైన్లుగా విస్తరించాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఏర్పాటై 2032 నాటికి 100 ఏండ్లు పూర్తి కావస్తుండడంతో డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తూ భద్రాచలం మీదుగా ఛత్తీస్ ఘడ్, ఒడిషాల వరకు మార్గాన్ని పొడగించాలని ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇటీవల నగర పాలక సంస్థగా అవతరించిన కొత్తగూడెం రోడ్డు విస్తరణ, రైల్వే డివిజన్ ఏర్పాటు, రైల్వే మార్గం పొడిగింపు, విమానాశ్రయం నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, ఒడిషా రాష్ట్రాలలోని సరిహద్దు జిల్లాలకు ముఖ్యమైన గమ్యస్థానమై ఆధ్యాత్మికంగా,వ్యాపార,వాణిజ్య, పారిశ్రామిక,పర్యాటక రంగాలలో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ వద్దిరాజు ఆశాభావం వ్యక్తంచేశారు.

# అంగరంగ వైభవంగా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
మండలం లోని బోదులబండ లో ఆదివారం నిర్వహించిన ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యఅతిధిగా రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు.నిర్వహించారు. నిర్వహాకులు' ఏర్పాటు చేసిన అన్నదానం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యత ను పెంపొందిస్తాయని అన్నారు. అమ్మ వారి కృపాకటాక్షాలతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి తెలంగాణ ప్రజలు పాడి ' పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టెకోల నాగార్జున, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల అంజిని, దండా పుల్లయ్య, దండా నవీన్, దండా నరసింహారావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.మండలంలో బోదుల బండ లో జరిగిన ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో బీజెపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, బీజేవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి తదితరులు వేర్వేర్ గా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యాదవుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలు.



**ఏన్కూర్, నేటి శుభోదయ :**
మండల కేంద్రమైన ఏన్కూర్ లో యాదవుల ఆధ్వర్యంలో ఘనంగా గంగమ్మ తల్లికి బోనాల జాతర నిర్వహించారు. తొలిత ఉదయాన్నే గ్రామదేవతలైన ముత్యాలమ్మ, బొడ్రాయి, మైసమ్మ తల్లులకు మహిళలు జలాభిషేకం చేశారు. యాదవులు జాతర సందర్భంగా వర్షాలు బాగా పడాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఊరికి ఎలాంటి రోగాలు రాకుండా గంగమ్మ తల్లి కాపాడాలని జరుపుకునే గొప్ప యాదవ సంప్రదాయం అని కొనియాడారు.అత్యంత పవిత్రమైన దైవంగా కొలిచే నిమ్మతల్లి మహిళలు, చిన్నారులు తమ ఇళ్లలో పాలు పొంగించి ప్రసాదం చేసి బోనాలు తయారు చేశారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రభ బండి కట్టి మహిళలు, చిన్నారులు బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ, బొడ్రాయి, మైసమ్మ తల్లులకు ప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చీటీ ముత్తయ్య, చీటీ నరసింహారావు, బిక్షపతి, కళ్యాణ్, నాగరాజు, పదిమల వెంకటేశ్వర్లు, వెంకటేష్, బ్రహ్మం, మురళీ కృష్ణ, పాముల నరసింహారావు, యాదవ సంఘం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## సర్ లో జాగ్రత్తలు పాటించాలి : చిరుమామిళ్ళ

**ఖమ్మం, నేటి శుభోదయ :**
సర్ లో జాగ్రత్తలు పాటించాలి అని ఖమ్మం నగర పాలక సంస్థ మాజీ తాజా కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ పారం నింపే క్రమంలో 1987 తర్వాత పుట్టిన వారు, 2002 ఓటర్ డాటా లేని వారు ఖచ్చితంగా ఒకటో బాక్స్ నింపరాదు అని తెలిపారు.



2002 ఓటర్ డాటా ఉన్నవారు ఎలాంటి ఐడి జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదు అని వివరించారు. డాటా లేని వారు మాత్రమే పారం వెనుక పేర్కొన్న వాటిలో ఏదైన 2002 నాటివి ఐడి జిరాక్సులు ఇవ్వాల్సి ఉంటుంది అని తెలిపారు.

## ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత యాంటీ-రేబిస్ టీకాల శిబిరం




**ఖమ్మం, నేటి శుభోదయ** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జూలై 6, 2026 (సోమవారం) న ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ అనిమల్ బర్త్ కేర్ సెంటర్లో పెంపుడు, వీధి కుక్కలకు ఉచిత యాంటీ-రేబిస్ టీకాల శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని అనిమల్స్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహిస్తున్నారు. రేబిస్ వ్యాధి నివారణ, ప్రజారోగ్య పరిరక్షణ, జంతు సంక్షేమం లక్ష్యంగా ఈ ఉచిత టీకాల కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు వేయించుకోవాలని, అలాగే వీధి కుక్కలకు కూడా టీకాలు అందించే కార్యక్రమానికి సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## గడుకోలులో ఘనంగా గ్రామ దేవతలకు గంగనీళ్ల అభిషేకం

**: వర్షాల కోసం వినూత్న సాంప్రదాయ పూజలు**




**నిజామాబాద్, నేటి శుభోదయ :** ప్రకృతి కరుణించి, సమృద్ధిగా వర్షాలు కురవాలని, గ్రామం పచ్చగా ఉండాలని ఆకాంక్షిస్తూ గడ్కోల్ గ్రామంలో శతాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో, పెద్దల అమావాస్య ఆచారం ప్రకారం తిథి, నక్షత్రాలను గమనించి, గంగమ్మ తల్లి పవిత్ర జలాలను తీసుకువచ్చి గ్రామ దేవతలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.వర్షాలు పడనప్పుడు గ్రామ దేవతలను శాంతింపజేయడం, పవిత్ర నదీ జలాలతో అభిషేకం చేయడం జరిగింది గ్రామంలోని పాడి-పంటలు బాగుండాలని, రైతాంగం సంతోషంగా ఉండాలని ఊరి పెద్దలు, మహిళలు, యువకులు అందరూ కలిసి ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రకృతిని దైవంగా భావించి పూజించే భారతీయ సంస్కృతికి ప్రతీక అని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంతోష్ రెడ్డి భూషణ్ రెడ్డి కైపత్ రెడ్డి రాజ్ మోహన్ ప్రశాంత్ వెంకన్న భూషణ నారాయణ నందమయ్య ధర్మన్న పాల్గొన్నారు

## కొండారెడ్డిపల్లిలో ఘనంగా మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ తల్లి ఆశీస్సులు పొందిన యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్



**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ఊరబాయి మక్తపల్లి మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాభివృద్ధి, ప్రజల సుఖ సంతోషాల కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ నరేష్, దశరత్, శ్రీనివాస్, రామకృష్ణ రెడ్డి, సత్యప్రకాష్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, వార్డ్ సభ్యుడు మాధవ్, సురేష్, శ్రీశైలం యాదవ్, ఈటమోని మల్లేష్, పి. మాధవులు తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.

## ఐదేళ్లుగా పట్టా కోసం అధికారులు నాయకుల చుట్టూ తిరిగా, ప్రజా దర్బార్ తో పట్టా ఇంటికి తీసుకొచ్చి ఇచ్చారు

**- భావోద్వేగంతో మంత్రి శ్రీనివాసరెడ్డికి బాధితుడు కృతజ్ఞతలు**



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** తన తండ్రి చనిపోయాడని, తమ వారసత్వం కు చెందిన భూమి ని తమ కుటుంబ సభ్యుల పేరు మీద పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని ఐదేళ్లగా కార్యాలయం చుట్టూ తిరిగినా, ఫలితం లేదు. అప్పటి అధికార పార్టీ నాయకులు, అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టా రాలేదు. ప్రజాదర్బార్ తో పట్టాను ఇంటికి వచ్చి ఇచ్చారని బాధితుడు మంత్రి శ్రీనివాసరెడ్డి ఎదుట భావోద్వేగంతో వివరించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి బోదులబండ పర్యటన సందర్భంగా ఓ లబ్దిదారుడు తన ఆవేదన ను వెలుబుచ్చారు. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన తాళ్లూరి వెంకటేశ్వర్లు అనే రైతుకు 'చెందిన ఐదు ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకం కోసం ప్రతీ రోజు కార్యాలయం చుట్టూ తిరిగాడు. తన తండ్రి మృతి చెందటంతో ఐదు ఎకరాల ను తన కుటుంబ సభ్యుల పేరు మీదన పుస్తకాలు ఇవ్వాలని అప్పటి అధికార పార్టీ నాయకులు, సంబంధిత అధికారుల వద్ద కు ప్రతీ రోజు కాళ్లు అరిగేలా తిరిగినా పట్టించుకోలేదని వాపోయారు. మంత్రి శ్రీనివాస రెడ్డి బోదులబండ లో నిర్వహించిన ప్రజా దర్బార్ లో పట్టాదారు పాసు పుస్తకం కోసం మంత్రికి వినతి పత్రం అందించారు. అంతే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులు పట్టాదారు పుస్తకాలను తన ఇంటికి వచ్చి అందించారని సదరు రైతు భావోద్వేగంతో వాపోయారు. తన కష్టం ను తీర్చేందుకు దేవుడులా ఇంటికి వచ్చి వరం ఇచ్చినట్లుగా ఉందని మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. సత్వరమే తమ సమస్యను పరిష్కరించిన మంత్రి కి తమ కుటుంబం పాదాభివందనాలు చేసిన తక్కువనేనన్నారు. ప్రజా దర్బార్ నా జీవితంలో వెలుగులు నింపిందన్నారు. మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, సర్పంచ్ కట్టేకోల నాగార్జున, జెర్రిపోతుల అంజని, దండా పుల్లయ్య, మైశా శంకర్, కడియాల నరేష్, దండా నరసింహారావు, దండా నవీను తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలి- సీపీఐ(ఎం) ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేసి ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ, ప్రజలు రోగాల బారిన పడితే ఆసుపత్రికి వస్తారని, ప్రస్తుతం ఆసుపత్రికే "రోగం" వచ్చిందని విమర్శించారు. 65 మంది వైద్యులు ఉండాల్సిన ఆసుపత్రిలో కేవలం 18 మంది మాత్రమే, 55 మంది నర్సింగ్ సిబ్బంది ఉండాల్సిన చోట 20 మంది మాత్రమే విధులు నిర్వహించడం వల్ల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం లేదని అన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు ఏజెన్సీ వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. 200 పడకల ఆసుపత్రిలో సర్జన్ లేకపోవడంతో అత్యవసర శస్త్రచికిత్సల కోసం రోగులను కొత్తగూడెంకు తరలించాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.సీపీఐ(ఎం) భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ, గతంలో రాష్ట్ర నాయకులు ఆసుపత్రి సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన లేదని విమర్శించారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఆసుపత్రి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, ఇరుప అనసూయ, నాదెండ్ల లీలావతి, జీవనజ్యోతి, కనకశ్రీ, కొలగాని రమేష్, ఎస్.డి. ఫిరోజ్, సంద్ర భూపేంద్ర, చుక్క మాధవరావు, అజయ్ కుమార్, చట్ల శ్రీనివాసరావు, ఏ. రత్నం, కుంజ శ్రీనివాస్, డీవైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్రతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమ సమస్యలను పరిష్కరించాలని ఇన్ స్టా మార్ట్ డెలివరీ రైడర్ల ఆందోళన



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో పనిచేస్తున్న ఇన్ స్టా మార్ట్ డెలివరీ రైడర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టారు . కాల్వొడ్డు , జమ్మిబండ , మమత రోడ్డు ప్రాంతాల్లో ఉన్న మూడు ఇన్స్టామార్ట్ స్టోర్ల ఎదుట నిరసన చేపట్టి , కంపెనీ యాజమాన్యం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు . దీని మీద ఆధారపడి సుమారు 200 నుండి 250 మంది వరకు ఉంటారని అన్నారు . పెట్రోల్ భత్యం , ప్రయాణ దూరానికి తగిన పారితోషికం , క్యాన్సిల్ అయిన ఆర్డర్లకు ఫీజు , కొత్త రైడర్ల నియామకం , వర్షాకాల సర్జ్ ఛార్జీలు , స్టోర్లలో తాగునీటి సౌకర్యం , హెల్త్ ఇన్సూరెన్స్ , కస్టమర్ సపోర్ట్ మెరుగుదలతో పాటు ఇతర సమస్యలు ఉన్నాయని టీం లీడర్లు తమ యొక్క విన్నపాన్ని స్టోర్ హెడ్ కు మరియు మేనేజర్ కు తెలియజేసి మా సమస్యలను పరిష్కరించే మార్గం చూడాలని అభ్యర్థించారు . పెట్రోల్ , డీజిల్ , నిత్యవసర సరుకులు పెరిగిపోవడం వల్ల చాలీచాలని జీతాలతో ఉన్నామని మా సమస్యలను అర్థం చేసుకుని సహకరించవలసిందిగా మేనేజ్మెంట్ , స్టోర్ హెడ్ , టీం లీడర్లను కోరారు . ఈ కార్యక్రమంలో యోగి , ప్రవీణ్ కుమార్ , నరేష్ , అశోక్ , వెంకట్ , వీర్ల గోపి , సురేష్ గన్నవరం , వెంకట్ మొదుగు , వీరబాబు , నాగరాజు , వాసు , సైదులు , నరేష్ , నవీన్ , కిషోర్ కుమార్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు .

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ని ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వం

**- మంత్రి శ్రీహరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం**



**ఖమ్మం, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గ పరిధిలోని సిద్ధపూర్ గ్రామ సమీపంలో ప్రభుత్వం ఏర్పాటుచేయ తలపెట్టిన 'ఈకో టౌన్' ప్రాజెక్టుపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని నియోజకవర్గ పర్యటనలో ఉన్న మంత్రి వాకిటి శ్రీహరిని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి, ఈ ప్రాజెక్టుపై ప్రజల్లో ఉన్న భయాందోళనలను స్వయంగా వివరించారు.ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో అధికారులు ఎంపిక చేసిన నాలుగు ప్రాంతాలలో సిద్ధపూర్ ఒకటి. గత ప్రభుత్వ హయాంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఈ భూములను టీజీఐసీకి అప్పగించారు. అయితే, ఆ భూములను 'జనరల్ కేటగిరీ' లోనే ఉంచడం వల్ల, ఇప్పుడు అధికారులు ఇక్కడ ఈకో టౌన్ ఏర్పాటుకు ప్రయత్నించే అవకాశం దొరికినట్లయిందని...ఈ ప్రాజెక్టు ఇక్కడ వద్దు అని తాము మొదటి నుంచి అధికారులకు చెప్తూనే ఉన్నామని, ఈ విషయం తెలిసినప్పటి నుండి సిద్ధపూర్ మరియు పరిసర ప్రాంత ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని మంత్రికి తెలిపారు.ఈ విషయాన్ని మేము ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాము. ఎట్టి పరిస్థితుల్లోనూ మా ప్రాంతంలోకి ఇలాంటి ఈకో టౌన్ ప్రాజెక్టును రానిచ్చే ప్రసక్తే లేదు. దయచేసి మీరు కూడా ప్రభుత్వం వద్ద ఇదే మాట చెప్పాలని మంత్రి శ్రీహరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.

# పంట విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా బుకింగ్ చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు యూరియా బుకింగ్ యాప్లో పలు మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటన లో తెలిపారు. సవరించిన ఈ మార్గదర్శకాలు నేటి నుంచి జరిగే అన్ని యూరియా బుకింగ్‌లకు అమల్లోకి వస్తాయని చెప్పారు.యూరియా బుకింగ్‌ను పంట విస్తీర్ణానికి అనుగుణంగా దశలవారీ విధానంలో నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. రెండు ఎకరాల వరకు సాగు చేసే రైతులు తమ పంటకు అవసరమైన మొత్తం యూరియాను ఒకేసారి బుక్ చేసుకుని పొందవచ్చని అన్నారు . రెండు ఎకరాలకు పైగా ఐదు ఎకరాల వరకు సాగు చేసే రైతులు పంట అవసరానికి అనుగుణంగా యూరియాను రెండు విడతలుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ఐదు ఎకరాలకు పైగా సాగు చేసే రైతులకు యూరియా మూడు విడతలుగా 40 శాతం, 30 శాతం, 30 శాతం నిష్పత్తిలో బుకింగ్ అయ్యే విధంగా యాప్‌లో మార్పులు చేసినట్లు తెలిపారు.రెండు యూరియా బుకింగ్‌ల మధ్య కనీసం 20 రోజుల వ్యవధి తప్పనిసరిగా ఉండేలా నిబంధన అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వం రూపొందించిన సవరించిన మార్గదర్శకాల ప్రకారం యూరియా బుకింగ్ చేసుకోవాలని, అవసరానికి మించి యూరియాను బుక్ చేసేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. జిల్లాలో యూరియా ఎరువుల లభ్యతకు ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులందరికీ అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని, రైతులందరూ యూరియా బుకింగ్ యాప్‌లో అమలులోకి వచ్చిన సవరించిన విధానాన్ని తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

# భూ వివాదంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు కు ఎటువంటి సంబంధం లేదు

**దమ్మపేట, నేటి శుభోదయ :** మండల పరిధిలోని నల్లగుంట గ్రామంలోని సర్వే నెంబర్ 273/1కు జరుగుతున్న భూవివాదానికి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబుకు ఎటువంటి సంబంధం లేదని సంబంధిత బాధిత రైతులు చైర్మన్ మువ్వా విజయ్ బాబు పై చేసిన ఆరోపణలు అవాస్తవమని మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం తీవ్రంగా ఖండించారు. స్థానిక వినాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చైర్మన్ మువ్వ విజయబాబు లాంటి ఉన్నతమైన వ్యక్తిని వివాదంలోకి లాగడం దారుణం అని అన్నారు. ఈ క్రమంలోనే ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు రొయ్యల కుమార్ మాట్లాడుతూ నల్లగుంట సర్వేనెంబర్ 273/1 లో ఉన్న భూ వివాదం ఈనాటిది కాదని 2009 సంవత్సరం నుండి రైతులకు భూ యజమానికి మధ్య వివాదం జరుగుతూనే ఉందని ఎన్నడూ లేని కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబును నేడు తెరమీదకి తీసుకురావడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒక ఉన్నతమైన వ్యక్తికి రాజకీయ రంగు పులమడం సబబు కాదని హితువు పలికారు. నిరాధార ఆరోపణలు చేయటం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని ఆయన అన్నారు. వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం చైర్మన్ మువ్వా విజయబాబును భూ వివాదంలోకి తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. భూ వివాదాలను న్యాయపరంగా చట్టపరంగా ఎదుర్కోవాలి కానీ, రాజకీయంగా ఎదుర్కోవాలని అనుకోవడం అమాయకత్వం అని అన్నారు. తమ నాయకుడు చైర్మన్ మువ్వా విజయ్ బాబు పై ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలను తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. చైర్మన్ మువ్వా విజయ్ బాబు పై ఆరోపణలు చేసే ముందు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అని అన్నారు. వారి వద్ద ఎటువంటి ఆధారాలు ఉన్నా ప్రజల ముందుకు రావాలని సవాల్ విసిరారు. ఈ దిశలోనే ఎటువంటి ఆధారాలు లేకుండా చైర్మన్ మువ్వా విజయ బాబు పేరు ప్రస్తావించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాస రావు, దిశా కమిటీ సభ్యురాలు సొంగా యేసుమణి, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, జమీదార్ బంజర్ సర్పంచ్ ఈ. నాగభూషణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యర్రా ప్రసాద్, చిన్న శెట్టి యుగంధర్, చిర్నేని వెంకయ్య, దారా రంగారావు, చింతల మురళి, దూదిగం రాంబాబు, ఆళ్ల పండు, మువ్వా విజయ బాబు అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అన్నారంలో ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం చేసిన మంత్రి వాకిట శ్రీహరి

**షాద్నగర్, నేటి శుభోదయ :**
షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సుమారు రూ.325 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పెద్దఎత్తున కృషి చేసి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాలాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకిట శ్రీహరి తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం గ్రామంలో గిరిజన మహిళ నేనావత్ జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని మంత్రి వాకిట శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చప్లా నాయక్, డిప్యూటీ ఇంజనీర్ సురేష్, ఏఈ సాయినాథ్, ఎంపీడీవో శ్రీకాంత్, ఎమ్మార్వో నాగయ్య తదితర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. గృహప్రవేశం సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు లబ్ధిదారురాలు నేనావత్ జ్యోతి కుటుంబ సభ్యులకు సంప్రదాయం ప్రకారం కొత్త బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిట శ్రీహరి మాట్లాడుతూ, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దూరదృష్టితో పనిచేస్తున్నారని కొనియాడారు. ఒకే నియోజకవర్గానికి తొలి విడతలోనే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి దాదాపు రూ.325 కోట్ల విలువైన పనులను చేపట్టించడం హర్షణీయమని అన్నారు. మంజూరైన 3,500 ఇళ్లలో ఇప్పటికే 2,780 ఇళ్లు వివిధ దశల్లో పూర్తవుతుండగా, మరో 720 ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉందని మంత్రి తెలిపారు. అన్ని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

### ' జ్యోతమ్మా... ప్రభుత్వాన్ని దీవించమ్మ'

గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారురాలు జ్యోతి కుటుంబ సభ్యులకు బట్టలు అందజేసిన అనంతరం, మంత్రి సమక్షంలో ఆమెతో ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. "మీకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుతోంది కదా... వెళ్తున్నావా?" అని ఎమ్మెల్యే ప్రశ్నించగా, జ్యోతి "అవును" అని సమాధానం ఇచ్చారు. అలాగే సన్నబియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, కళ్యాణలక్ష్మి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందితే ప్రభుత్వాన్ని ఆశీర్వదించా



లని ఎమ్మెల్యే సూచించారు.

### 'శంకర్ అన్న వల్లే నాకు కొత్త ఇల్లు వచ్చింది'

ఈ సందర్భంగా లబ్ధిదారురాలు నేనావత్ జ్యోతి మాట్లాడుతూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతోనే తాను ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోగలిగానని తెలిపారు. గతంలో పాత ఇంట్లో ఉండేందుకు భయపడేదాన్నని, ఇప్పుడు కొత్త ఇంట్లో కుటుంబంతో సంతోషంగా జీవిస్తున్నానని చెప్పారు. తనకు ఇల్లు కల్పించిన మంత్రి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

### బాలు నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు

అన్నారం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలు నాయక్ ను మంత్రి వాకిడి శ్రీహరి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నారం గ్రామానికి వచ్చిన సందర్భంగా బాలు నాయక్ జన్మదినని తెలుసుకొని ఆయనకు ప్రత్యేకంగా శాలువాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, ఎమ్మార్వో నాగయ్య, ఎంపీడీవో శ్రీకాంత్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చప్లా నాయక్, డిప్యూటీ ఇంజనీర్ సురేష్, ఏఈ సాయినాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్, ఇద్రీస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, శేఖర్ రెడ్డి, కుమార్ గౌడ్, శేఖర్, కృష్ణారెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, తుపాకుల శేఖర్, చందులాల్, శ్రీను నాయక్, చందు నాయక్, మురళీమోహన్, అప్పి, ముబారక్ అలీ ఖాన్, నరేష్, కొప్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి కృష్ణారావు కి పురస్కారం




**ఖమ్మం, నేటి శుభోదయ :** సవ్యసాచి గ్రూపు ఆఫ్ ఇండియా, శ్రీ శ్రీ కళావేదిక, కృష్ణ వేణి కవితోత్సవం విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో ద్విశత కవి సమ్మేళనంలో ఖమ్మం నగరానికి చెందిన కవి రచయిత మిమిక్రీ కళా కారుడు కొత్తపల్లి కృష్ణారావు " అక్షర రత్న" కల్మషాలు లేని లోకం కోసం "అన్న కవితకు పురస్కారం అందుకోవడం జరిగింది.కళా రత్న రంగిశెట్టి రమేష్ , శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ చేతుల మీదుగా సత్కారం అందుకోవడం జరిగింది.ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది కవులు తమ కవితా గానం వినిపించారు.ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, గాజుల భారతి, బుక్కా సత్యనారాయణ, కవి కృష్ణా రావు ను అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన ఎనుమల రవి యాదవ్ మరియు సోనీ వివాహ వేడుక: తరలివచ్చిన పలువురు ప్రముఖులు,రవి యాదవ్, సోనీ వివాహ వేడుక మిడ్జిల్ మండలం మసిగొండ్లపల్లి ఎస్ ఆర్ గార్డెన్ లో అత్యంత వైభవంగా జరిగింది.ఈ శుభకార్యానికి పలువురు రాజకీయ నాయకులు,ప్రముఖులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొత్త దంపతులను ఆశీర్వదించారు.వివాహ వేడుకలో పాల్గొన్న ముఖ్యులు:నాయకులు అంతారం మాజీ సర్పంచ్ తిరుమణి సత్యనారాయణ గౌడ్, తిరుమణి రాఘవేంద్ర గౌడ్ రిపోర్టర్ విజయ్ యాదవ్, కల్వకోల్ యాదగిరి ఈ సందర్భంగా వారు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకకు స్థానిక ప్రజలు, బంధుమిత్రులు భారీగా హాజరయ్యారు.

# చికిత్స పొందుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ మృతి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** ప్రమాదవశాత్తు విద్యుత్ షాకు కు గురై ప్రవేట్ ఎలక్ట్రిషియన్ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలంలోని బోదులబండ గ్రామ ప ంచాయ తీలో స్థానిక ప్రవేట్ ఎలక్ట్రిషియన్ షేక్ జమీర్ (42) గత వారం రోజుల క్రితం పంచాయతీ లో వీధి లైట్లు వేస్తుండుగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. ఖమ్మం లో పరిస్థితి విషమించటంతో హైద్రాబాద్ కు తరలించారు. వారం రోజుల నుంచి అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల సర్పంచ్ కట్టెకోల నాగార్జున, పంచాయతీ కార్యదర్శి ఆలీ లు సంతాపం ను వ్యక్తం చేశారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**ఖమ్మం, నేటి శుభోదయ :** విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు సొంతం అవుతాయని ఇంటర్నేషనల్ స్పోకెన్ ఇంగ్లీష్ నిపుణులు ఎస్ ఎం అరుణ్ తెలిపారు. స్థానిక దూరదర్శన్ కేంద్రం వద్ద ఉన్న కాలేజ్ బాలికల వసతి గృహంలో ఆదివారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ కోర్సును పూర్తి చేసుకున్న తర్వాత స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలు ఉన్నవారికే ప్రథమ ప్రాధాన్యతగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆంగ్ల పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఏరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్, సోప్ కిట్లను బహుకరించారు. ఏరా ఫౌండేషన్ చైర్మన్ ఫర్హా పరిశుభ్రత అంశాల గురించి ప్రచారంలో భాగంగా విద్యార్థినీలకు ఈ కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల నిపుణులు ఎస్ ఎం అరుణ్ , వసతి గృహం హెచ్ డబ్ల్యు ఓ కోమలి , హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ ఎం అరుణ్ ను హెచ్ డబ్ల్యు ఓ కోమలి, విద్యార్థినీలు ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడిగా నియామకం పొందిన కాకి రంగరాజ్‌కు ఘన సన్మానం



**వికారాబాద్, నేటి శుభోదయ :** రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడిగా నియామకం పొందిన మాజీ విద్యార్థి నాయకుడు కాకి రంగరాజ్‌కు వికారాబాద్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు, రాజకీయ నాయకులు, పూర్వ విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2006 నుంచి 2013 వరకు భారత విద్యార్థి సమాఖ్యలో పనిచేసిన రంగరాజ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేపట్టి సమర్థ నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వాసాన్ని పొందారని తెలిపారు. ఆయనకు రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడిగా లభించిన బాధ్యత ప్రజాసేవకు గుర్తింపేనని పేర్కొన్నారు.కాకి రంగరాజ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో భారత విద్యార్థి సమాఖ్య తన రాజకీయ, సామాజిక జీవితానికి తొలి పునాది వేసిందని అన్నారు. విద్యార్థి ఉద్యమాల ద్వారా సమాజ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం లభించిందని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగానని, అదే కృషికి గుర్తింపుగా రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడిగా అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ బాధ్యతను ప్రజల సమస్యల పరిష్కారానికి వినియోగిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు, పూర్వ విద్యార్థులు, మిత్రులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాకి రంగరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బోర్డు తిప్పేసిన 'కిసాన్ పరివార్'

**హైదరాబాద్, నేటి శుభోదయ :** అధిక వడ్డీల పేరిట ఆశ చూపి సామాన్యుల నడ్డి విరిచింది 'కిసాన్ పరివార్' సంస్థ. ఆకర్ష ణీయమైన స్కీమ్లతో వల విసిరి ఏకంగా ఆరు వేల కోట్ల మేర బోర్డు తిప్పేసిన ఈ ఘరానా మోసం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచ లనం సృష్టిస్తోంది. భూపాల్ నాయక్ అనే కేటుగాడు 'కిసాన్ పరివార్', 'షేర్స్ బజార్' అనే వివిధ పేర్లతో సంస్థలను స్థాపించాడు. 2022 నుంచి పెట్టుబడులు పెట్టిన వారికి మొదట్లో ఏడాది పాటు నమ్మకంగా అధిక వడ్డీలు చెల్లించాడు. నమ్మకం కుదిరిన బాధి తులు తమ జీవితకాల సంపాదనను భారీగా ఇన్వెస్ట్ చేయడంతో ప్లాన్ ప్రకారం బోర్డు తిప్పేశాడు. ఈ మెగా స్కామ్ లో దేశవ్యా ప్తంగా సుమారు ఆరు వేల మంది బాధితులు కాగా, కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే 1,200 మంది మధ్యత రగతి ప్రజలు సర్వస్వం కోల్పోయారు. ఈ భారీ కుంభకోణంపై గుజరాత్ పోలీసులు గతంలోనే నిందితుడు భూపాల్ నాయక్ కు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన నిందితుడిని శంషా బాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని గుజరాత్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం ట్రాన్సిట్ వారెంట్పై నిందితుడిని హైదరాబాదు తరలించారు. తమకు జరిగిన అన్యాయంపై శనివారం, ఆదివారం బాధితులు భారీ సంఖ్యలో సైబరాబాద్ సీపీ కార్యాలయానికి తరలివచ్చి ఫిర్యాదు చేశారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన కేశంపేట కాంగ్రెస్ నాయకులు

**కేశంపేట, నేటి శుభోదయ :** షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారిని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.సమావేశంలో కేశంపేట మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని నాయకులు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,, ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తోందన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కేశంపేట మండలంలో అభివృద్ధి పనులకు మరింత వేగం పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు రూప్లా నాయక్, బోధ నంపల్లి సర్పంచ్ నగేష్, నిర్ధవెల్లి డిప్యూటీ



సర్పంచ్ సాపురా అమీర్, మల్లేష్, నర్సింహా, యాదగిరి తదితర కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మంత్రి గారిని సత్కరించారు.

## అగ్గిరవ్వను చిన్నచూపు చూడొద్దు

**షాద్నగర్, నేటి శుభోదయ :** సిద్ధాపూర్ డంపింగ్ యార్డు అంశంపై ఎమ్మెల్యేకు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఘాటు హెచ్చరికసిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యవహారంలో ప్రజలను తికమక పెట్టి, మభ్యపెట్టి, ప్రభుత్వం జారీ చేసిన జీవోతో ఇక ఎవరూ ఏమీ చేయలేరనే భ్రమలో అధికార పార్టీ నాయకులు ఉంటే అది పెద్ద పొరపాటని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో★ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం అగ్గిరవ్వలా ప్రారంభమైన ఈ ఉద్యమం త్వరలోనే అగ్నిజ్వాలగా మారి, ప్రజల ఆకాంక్షలకు ప్రభుత్వం తలవంచే వరకు నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే తన ఉద్దేశాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సిద్ధాపూర్‌లో ప్రతిపాదించిన ఎకో టౌన్, డంపింగ్ యార్డు ఏర్పాటును పూర్తిగా విరమించుకుని, అవసరమైతే ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని సూచించారు.ప్రజల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని, ఆ ఉద్యమానికి తాను సంపూర్ణ మద్దతు అందిస్తానని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటించారు.అలాగే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డు ప్రభావం పడనున్న సుమారు 22 గ్రామాల్లో పాదయాత్రలు, సంఘీభావ కార్యక్రమాలు, గ్రామసభలు నిర్వహించి ప్రజలను సంఘటితం చేస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, సిద్ధాపూర్ డంపింగ్ యార్డు ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేసే వరకు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతంగా కొనసాగిస్తామని ఆయన



స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, బావండ్ల మాణిక్యం, సుధాకర్ అప్ప, మండల ప్రధాన కార్యదర్శి వన్నం శ్రీనివాస్, జి. శ్రీధర్ ఆచారి, బీజేపీ షాద్‌నగర్ టౌన్ ఉపాధ్యక్షుడు అల్లం అనిల్ గౌడ్, పవన్ కుమార్ రెడ్డి, వన్నం జంగయ్య, కొండల ఆచారి, బి. నరసింహ, గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వన్నం యాదయ్య, వన్నం ప్రభాకర్, వన్నం రామ్, పాముల మురళి, మధు, బి. సురేష్, జి. శివ, బడుక శేఖర్, పిపల చిన్నా, జి. సత్యం, కే. నరేష్, బి. శివ, జి. మోహన్, నరేష్, వడ్డే మల్లేష్, గూని మహేష్, గూని నవీన్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి సమష్టి కృషి అవసరం

**హైదరాబాద్, నేటి శుభోదయ :** జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో గల తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.నిజాయితీ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు అందించే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, గృహ వసతి, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు.--- రైల్వే పాసుల పునరుద్ధరణ అంశాన్ని మళ్లీ కేంద్రం దృష్టికి తీసుకెళ్తా జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ అంశాన్ని గతంలోనూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని మరోసారి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సౌకర్యాల కోసం తనవంతు కృషి కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు తమ సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంఘటితంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీజెఏ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ టి జే ఏ ను ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని, అన్ని జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీలు వేశామని, డిఎంఏసీ. కమిటీలు జిల్లాలో టి జే ఏ సభ్యత్వం పెంచాలన్నారు. టి జే ఏ ను ప్రభుత్వం గుర్తించినందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ యూ జే (ఐ) కృషి చేస్తుందని ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ అన్నారు. జర్నలిస్ట్ రైల్వే పాస్ ల గురించి




పలుమార్లు కేంద్రం మంత్రుల దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. టి జే ఏ అక్రిడిటేషన్ జిల్లా కమిటీలకు పలు సూచనలు చేసారు. టి జే ఏ కు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు సీఎం.రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, టి జే ఏ కు ప్రభుత్వ గుర్తింపు కోసం సహకారం అంధుబచిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు.టి జే ఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు మాట్లాడుతూ రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తున్నాం అన్నారు. సమిష్టి కృషి వల్ల ప్రభుత్వం టి జే ఏ ను గుర్తించిందన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై తమ దృష్టికి తేవాలన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీల సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజమోద్దీన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు జర్నలిస్తుల సంక్షేమం పై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్ యూ జే (ఐ )కార్యవర్గ సభ్యుడు ధన్నారపు రాజలింగం, టిజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, టి జేఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖాసీం, కార్యదర్శి నాగస్వామి, కోశాధికారి ఖలీల్ అహ్మద్, టి జే ఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, పలు జిల్లాల డిస్ట్రిక్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# డాక్టర్ గిరిసింహారావు ఖమ్మం రాక

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం ఆర్టీసీ రీజియన్ లో గతంలో మూడు దశాబ్దాలకు పైగా విధులు నిర్వహించి ప్రస్తుతం కరీంనగర్ జోనల్ హాస్పిటల్ లో సీనియర్ మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఎ వి గిరిసింహారావు ఖమ్మం బదిలీ పై రానున్నారు. పదహారు సార్లు మేడారం జాతరలో ముప్ఫయి సార్లు భద్రాచలంలో శ్రీరామ నవమికి రెండు గోదావరి పుష్కరాలలో కార్మికుల ఆరోగ్యం కోసం వందలాది అవగాహన శిబిరాలు. రక్తదాన శిబిరాలు నిర్వహించి పలువురి అభినందనలు అందుకున్న సుదీర్ఘ అనుభవం ఉన్న వైద్యాధికారి తిరిగి రావడంపట్ల కార్మికులు ఉద్యోగులు.యూనియన్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు.



# 44 వ డివిజన్ లో విద్యుత్ సమస్యకు పరిష్కారం

## - పాలెపు విజయ వెంకటరమణ





**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అని డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక 44 వ డివిజన్ లో ఎంతో ప్రమాదకరంగా ఉన్నా ఐరన్ విద్యుత్ స్తంభాలు సమస్యను స్వయంగా తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగేందర్ దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సుమారు రూ 3,00,000 ల (మూడు లక్షల రూపాయలు) మున్సిపల్ నిధుల నుంచి విద్యుత్ శాఖకు చెల్లించడం జరిగింది. ఆ ఐరన్ విద్యుత్ స్తంభాలను తొలగించి, సిమెంట్ విద్యుత్ స్తంభాలను అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్న 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన డివిజన్ ప్రజలు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, డాక్టర్ తుమ్మల యుగేందర్ కి,ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కి, విద్యుత్ శాఖ డిఈ, ఏఈ లైన్ మెన్ కి కృతజ్ఞతలు తెలియజేసిన 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ.

# పులుసు మామిడిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం..

## లబ్ధిదారులకు నూతన వస్త్రాల పంపిణీ

**వికారాబాద్ , నేటి శుభోదయ :** జననేత పొంగులేటి శీనన్న రాకతో నేల కొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలిపూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.





# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

## హాస్టల్ లో మొక్కలు నాటిన కృష్ణమూర్తి

**మంథని , నేటి శుభోదయ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని నీటి వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని పర్యావరణ అవార్డు గ్రహీత గట్టు కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం గురుకుల విద్యార్థుల హాస్టల్ లో విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ఈ కార్యక్రమం నిరంతరంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పర్యావరణ ప్రేమికులు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగిగా కృష్ణమూర్తి మంథని పట్టణంలోని అనేక ప్రాంతాల్లో వెయ్యికి పైగా మొక్కలు నాకారని అలాగే నాటిన మొక్కల పర్యవేక్షణ కూడా చూస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్ వి ఎం హాస్పిటల్ లో అత్యవసర వైద్య సేవలపై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు




**ములుగు, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఆర్ వి ఎం హాస్పిటల్ లో అత్యవసర వైద్య సేవల మీద రాష్ట్ర స్థాయి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అవగన సదస్సు నిర్వహించారు, రోగులకు అందించాల్సిన వైద్యం గురించి చర్చించి, సలహాలు,సూచనలు అందజేశారు, పి జి లో ఎమర్జన్సీ వైద్య విద్యార్థిని, విద్యార్థులతో అత్యవసర స్థితిలో ఉన్న రోగులకు గోల్డెన్ అవర్ లో అందించాల్సిన తక్షణ వైద్యం మీద సుదీర్ఘ చర్చ నిర్వహించారు,రోడ్డు ప్రమాదాలు,గుండె పోటు వంటి అత్యవసర సమయాల్లో వైద్యులు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణులు సలహాలు సూచనలు అందజేశారు, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగంలో పీజీ అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అత్యవసర చికిత్స లో కీలకమైన మెలుకువలు,అధునాతన వైద్య విధానాల గురించి వివరించారు, ఆర్ వి ఎం హాస్పిటల్ వారు సేవా గుణంతో రోగులకు వైద్య సేవలు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని యాజమాన్యం కు అభినందనలు తెలిపారు, అత్యవసర సమయాల్లో వేగంగా, ఖచ్చితత్వంతో స్పందించి రోగుల ప్రాణాలను కాపాడాలని లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని హాస్పటల్ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి కృష్ణ డైరెక్టర్ ఆర్వీఎంఐఎంఎస్, ఆర్.సి., డాక్టర్ నర్సయ్య డైరెక్టర్ ఆర్వీఎంఐఎంఎస్,ఆర్.సి., డాక్టర్ అభిషేక్ అరోరా డీన్ ఐయిమ్స్ బీబీనగర్, డాక్టర్ వెంకట్ కోటంరాజు కన్సల్టెంట్ ఈ.డి. రాయల్ డెర్బీ హాస్పిటల్ యు.కె., డాక్టర్ ఆషిమా శర్మ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈ.డి. నిమ్స్ హైదరాబాద్, ప్రొఫెసర్లు, సీనియర్ వైద్యులు, పెద్ద సంఖ్యలో పీజీ వైద్య విద్యార్థులు మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# 20 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలి : ఏఐవైఎఫ్ డిమాండ్




**చిన్నంబావి, నేటి శుభోదయ :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20 వేల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (AIYF) జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో నిర్వహించిన ఏఐవైఎఫ్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేవలం 5 వేల పోస్టులను మాత్రమే భర్తీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. వివాదాస్పద జీవో నెంబర్ 48 వల్ల పోలీస్ నియామకాల్లో నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే ఆ జీవోను రద్దు చేసి, రిక్రూట్‌మెంట్‌లో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

ఏఐవైఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక:

ఇదే మహాసభలో ఏఐవైఎఫ్ చిన్నంబావి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మోహన్, కార్యదర్శిగా పరమేష్, ఉపాధ్యక్షులుగా శ్రీరాములు, భరత్, సహాయ కార్యదర్శులుగా సూర్యప్రకాష్, లక్ష్మణ్, కోశాధికారిగా లింగస్వామి ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సభ్యులుగా చంద్రశేఖర్, హరనాథ్, వినయ్, గణేష్, శివ, యుగేందర్, మహేష్, భరత్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం ప్రతినిధులు ప్రకటించారు.

## ఎస్ ఐ రఘు కి అభినందనల వెల్లువ



**ఖమ్మం , నేటి శుభోదయ :** రఘునాధపాలెం పోలీస్ స్టేషన్‌కు రఘు ఎస్సైగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా హర్యాతండా గ్రామ సర్పంచ్ స్వాతి రమేష్, ఉప సర్పంచ్ శ్రీను నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్ రావు, అజిమిరా మంగీలాల్, గ్రామ పంచాయితీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు బానోత్ మోహన్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 ప్రకారం అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలి



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయ అధికారుల ఆదేశాలతో నార్సింగి మున్సిపల్ సర్కిల్ సిబ్బంది చేపట్టిన సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 ప్రకారం అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే కర్తవ్యంగా,పారదర్శకంగా రూపొందించేందుకు సంబంధిత బూత్ లెవల్ అధికారులు నానా ఇబ్బందులు పడుతున్నను,ప్రజల దరికి చెరలేక పోతున్న కారణన,ప్రజల అసంతృప్తిని తొలగించడానికి గాను ఉడుతా భక్తిగా ది సిటీజన్స కౌన్సిల్ తరపున ఉపేంద్రనాథు రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,షేక్ ఆరిఫ్ మహమ్మద్,అనుకపూర్,దీలిఫ్ కక్కడులు కలసి ప్రజల సేవార్థం ఓటరు జాబితా సవరణ సేవలు తోచిన విధంగా కొంత మేర అందిస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ముందస్తు అరెస్ట్



**వరంగల్ , నేటి శుభోదయ :** సాగునీటి సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం ప్రాంతంలో పర్యటించారు. ఈ క్రమంలో ఆయన వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 19వ, చిలువేరు పవన్20వ మహమ్మద్ ఇక్బాల్ 21వ జూపాక అనిల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను ఇంతేజర్ గంజ్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడంపై,బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, సాగునీటి సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు నీటిని అందించాలని వారు డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని, వారి హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు

## సయ్యద్ ఇంతియాజ్‌కు బీపీసీ చర్చి ఘన సన్మానం



**వరంగల్ , నేటి శుభోదయ :** గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికై, ప్రజలకు చేరువైన సయ్యద్ ఇంతియాజ్‌కు ఆదివారం బాలాజీ నగర్ బైబిల్ పెంతెకోస్తల్ చర్చ్ ఆఫ్ గాడ్ – బీపీసీ బృందం ఘన సన్మానించారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ సిలువేరు షద్రక్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సయ్యద్ ఇంతియాజ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. డివిజన్ అభివృద్ధిలో సయ్యద్ ఇంతియాజ్ పోషిస్తున్న పాత్రను గుర్తించి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరోసారి ఆయనకు బాధ్యతలు అప్పగించడం పై పాస్టర్ షద్రక్ హర్షం వ్యక్తం చేశారు. సన్మానం స్వీకరించిన సయ్యద్ ఇంతియాజ్ మాట్లాడుతూ.. తన సన్మానానికి వచ్చేవారు శాలువాలు, బొకేల కోసం డబ్బు ఖర్చు చేయకుండా, ఆ మొత్తంతో పేద విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు కొనిపెట్టాలని వినూత్నంగా విజ్ఞప్తి చేశారు. "14వ డివిజన్‌లోని ప్రతి సమస్యను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లి, త్వరగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాను. అలాగే బాలాజీ నగర్ బీపీసీ చర్చి అభివృద్ధిపై ప్రత్యేకంగా ఎమ్మెల్యేతో చర్చించి నిధులు తెచ్చే బాధ్యత తీసుకుంటాను" అని సయ్యద్ ఇంతియాజ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, 14వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పస్తం శంకర్, పస్తం వీరస్వామి (కల్ నాయక్), సిలువేరు సుదర్శన్, మామూనూరి రవి, చింత అనిల్, సిలువేరు స్వామి, సిలువేరు ప్రసాద్, సిలువేరు శ్రీనివాస్, ఎల్లయ్య, భరత్, ప్రశాంత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏల పాత్ర అత్యంత కీలకం - ఎస్.వెంకటేష్



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి కాటేదాన్ డివిజన్ లో సార్ అవగాహన కార్యక్రమం మరియు ఓటర్లకు ఇమ్రేషన్ ఫామ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్.ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ అధికారులు, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, స్థానిక ప్రజలు,సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) కార్యక్రమం ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అని,కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ముఖ్యంగా బీఎల్‌ఓలు,బీఎల్‌ఏలు సమగ్ర సమాచారం సేకరించి ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ప్రతి ఓటరికి అవగాహన కల్పిస్తూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుంటున్నందున,అప్పటి ఓటర్ల వివరాలు,ప్రస్తుతం వారి ఓటు హక్కు ఎక్కడ నమోదై ఉందనే సమాచారాన్ని ప్రజలు బీఎల్‌ఓలు,బీఎల్‌ఏలకు అందించాలని కోరారు.తద్వారా సమగ్ర,పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించడంలో అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మృతి చెందిన వారి ఓట్లు,డూప్లికేషన్ ఓట్లు,షిఫ్టింగ్ ఓట్ల గుర్తింపులో ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుంది.ఎస్ఐఆర్ ప్రక్రియను ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా పూర్తి చేసే అవకాశం కల్పించడం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వచ్ఛందంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఆర్ఎస్ నాయకులు చురుకుగా పాల్గొంటూ బిఎల్వో లు,బిఎల్‌ఏలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఈ ఎస్ఐఆర్ కార్యక్రమంపై చైతన్య పరచాలి.ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించడం ప్రజలతో పాటు బీఎల్‌ఓలు, బీఎల్‌ఏ లపై ఉన్న అత్యంత బాధ్యత అని పేర్కొంటూ,ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి రెండు ఫారంలు ఇవ్వడం జరుగుతుంది వారు ఎలా నింపాలో తెలియక దాన్ని తప్పుగా నింపి బిఎల్ లో కి ఇవ్వడం జరుగుతుంది.అక్కడికి వచ్చిన తర్వాత ఫాములు తప్పు నింపారని సమాచారం తెలియడంతో ఓటు కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి అధికారులు స్పందించి ఈ ప్రక్రియను సక్రమంగా జరిగేటట్టు చూడాలని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ కోరడమైనది ప్రతి ఓటర్ కు ఇమ్రేషన్ ఫారంలు అదేవిధంగా చూడాలి కొందరుబిఎల్ ఓలు తమ విధులు సక్రమముగా నిర్వహించడం లేదని, ఫోన్లు లిఫ్ట్ చేయటం లేదని పత్రాల పరిశీలన సరిగ్గా జరగటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి బిఎల్ ఓలకు తగు సూచనలు చేయాలని,అదేవిధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న బిఎల్ ఓలను సత్వరమే బదిలీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి శ్రీకాంత్ తో పాటు బిఎల్ ఓలు అనిత హేమలత గీత కనకవ్వ మాధవి జయప్రకాష్ నాగలక్ష్మి పారిజాత బిఎల్ ఓలు వెంకటరమణ గుప్త కొంపల్లి జగదీష్ కిలరీ వెంకటరమణ ఉప్పల్ శ్రీను ప్రసన్న పద్మ బొంబాయి రవి సంతు కురుమప్ప సంతోష్ శివ టీవీఎస్ శివ బిఎల్ ఓ/బి ఎల్ ఎలు,ఓటర్లు చురుకుగా పాల్గొన్నారు.

## నర్కుడలో సొంత నిధులతో ఆలయ నిర్మాణం, ఘనంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి, శ్రీ వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠపన - సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.





**తలకొండపల్లి, నేటి శుభోదయ :** నర్కుడ గ్రామంలోని మహాలక్ష్మి టౌన్షిప్‌లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి,శ్రీ వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠపన మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. న ర్కుడ గ్రామ సర్పంచ్,శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ తన సొంత నిధులతో ఈ ఆలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్ఠపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా ఆయన తన సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సొంత నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టిన గడ్డం శేఖర్ యాదవ్ ని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులు,జల్పల్లి నరేందర్ మాజీ జడ్పీటీసీ నీరటి తన్వీరాజు,మాజీ ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్,ఉప సర్పంచ్ నీరటి మహేష్, గణేష్ గుప్తా,బుక్క వేణు గోపాల్,సంజయ్ యాదవ్,దూడల వెంకటేష్,చంద్రారెడ్డి,కొలను మహేందర్ రెడ్డి,నానవాలా కుమార్ యాదవ్,ఇస్తారీ,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్,గుర్రంపల్లి ప్రవీణ్ యాదవ్,పాశం శ్రీధర్, సర్పంచ్ లు కోటేష్ గౌడ్,లక్ష్మీ, లింగం,రవి నాయక్,రాజు యాదవ్ ప్రభాకర్ గౌడ్,కుక్కల ఇందిరమ్మ బాలు రమేష్ యాదవ్ నీరటి కృష్ణ, శివాజీ,బూర్కుంట గోపాల్ సంజీవ,గడ్డం మల్లేష్ యాదవ్,వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య,రాజు యాదవ్,నాగరాజు,విష్ణు, లక్ష్మణ్ రావు,నవీన్,శ్రీకాంత్,గణేష్,రక్షిత్,డిజె మహేష్,జగదీష్ యాదవ్,సంజీవ్,పాండు,శ్రీనాథ్ వినోద్ సందీప్ తదితర నాయకులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి,శ్రీ వీరభద్ర స్వామివారి ఆశీస్సులు పొందారు..

## కొప్పునూరు భూముల సమస్యపై పోరాడతాం: ఎల్లేని సుధాకర్ రావు





**చిన్నంబావి, నేటి శుభోదయ :** వైవనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో వివాదాస్పదంగా మారిన 116 ఎకరాల పెద్దనట్టు భూమిని ఆదివారం బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ సమస్యలపై స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, ఆయన గ్రామాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు. దశాబ్దాలుగా తాము సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి ఎదుర్కొంటున్న రెవెన్యూ ఇబ్బందులను, హక్కుల రక్షణకు ఎదురవుతున్న అవరోధాలను రైతులు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకువచ్చారు.సుధాకర్ రావు రైతులతో కలిసి స్వయంగా పొలాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నదాతల హక్కులకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రైతుల పక్షాన నిలిచి చట్టబద్ధమైన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు."బాధిత రైతుల సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వారికి పూర్తి న్యాయం జరిగే వరకు, అవసరమైతే చట్టపరమైన పోరాటానికి సైతం వెనకాడం."— ఎల్లేని సుధాకర్ రావు

# పెద్దమారూరులో వైభవంగా జమ్ములమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**చిన్నంబావి, నేటి శుభోదయ :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని పెద్దమారూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



**దాతకు ఘన సన్మానం:**
గ్రామానికి చెందిన ప్రముఖ దాత జగ్గారి సుధాకర్ రెడ్డి తన సొంత నిధులతో ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించి గ్రామానికి అంకితం చేశారు. ఆయన చేసిన సామాజిక, ఆధ్యాత్మికత, సేవలను గుర్తిస్తూ గ్రామ పెద్దలు, యువత, గ్రామస్థులు సుధాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. గతంలోనూ ఆయన పలు దేవాలయాల నిర్మాణానికి, గ్రామ అభివృద్ధికి విశేషంగా సహకరించారని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజన వసతి కల్పించారు.

**భక్తుల ఐక్యతకు ప్రతీక – ఎల్లేని సుధాకర్ రావు:**
అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల పండుగలు గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. జమ్ములమ్మ అమ్మవారి కృపతో పెద్దమారూరు గ్రామంతో పాటు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. సొంత నిధులతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టిన దాత జగ్గారి సుధాకర్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**తరలివచ్చిన ప్రముఖులు:**
ఈ వేడుకకు కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్దమారూరు మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, ప్రముఖులు ఎస్. శ్రీనివాసులు, నాగశేషులు, కె. శివకృష్ణ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడి, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ, నాయకులు సంపత్ కుమార్, గణేష్ రెడ్డి, సాయి ప్రణీత్ గౌడ్, డి.ఎన్. రాము, ఆంజనేయులుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2 కోట్లతో నిర్మిస్తున్న పనుల్లో క్వాలిటీ కంట్రోల్ తప్పిదమే

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో పాలక వర్గం పూర్తి కాలం పూర్తి అయిన తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలనలో అనేక అభివృద్ధి ప నుల కు సంబంధించి అనేక పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి.





ఖమ్మం నగరంలో గల మైన్ బైపాస్ రోడ్డు వరద కాల్వ పనులో అడుగు అడుగున నాణ్యత లోపించి అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి అధికారులది. ఖమ్మం బైపాస్ రోడ్డు వరద కాల్వ పనులను సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న ఆ పనుల్లో నాణ్యత లోపిస్తుంది అనే అనుమానం కలగమానదు. నిర్మాణం జరుగుతున్న పనులను ఇటీవల క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తే వరద కాల్వలో ప్రవహించే నీళ్లలో కాల్వ కొట్టుకు పోవడం వల్ల ఆ పనుల్లో నాణ్యత లోపిస్తుంది అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ పనులకు సంబంధించి ఇష్టారాజ్యంగా, నత్తనడకన సాగుతున్నాయి అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పనులకు సంబంధించి ఆదివారం సిపిఎం నేతలు సైతం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఈ పనులపై తక్షణమే ఇంజనీరింగ్ విభాగం నుంచి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి అని నేతలు తెలిపారు. ఈ పనులను చేపడుతున్న గుత్తేదారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు అని, కేవలం ఆయన వద్ద పని చేస్తున్న సిబ్బంది మాత్రమే పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ గుత్తేదారుడు ఖమ్మం బైపాస్ రోడ్డు తో పాటు, ఆర్ టిఏ కార్యాలయం సమీపంలో చేపడుతున్న పనులకు సంబంధించి కూడా పలు ఆరోపణలు చోటు చేసుకున్నాయి. గతంలో పలు చోట్ల చేసిన పనుల్లో కూడా నాణ్యత కలిగిన పనులు చేపట్టినట్లు దాఖలా లేదు అనే అపవాదు సైతం ఆయన మీద లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు. మరోవైపు గుత్తేదారుని బ్లాక్ లిస్టులో పెట్టి పనుల్లో నాణ్యత లోపం కారణంగా అతనిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# "సమాజం పై సోషల్ మీడియా ప్రభావం" అనే అంశం పై సెమినార్

## - ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి రాక



**భద్రాచలం, నేటి శుభోదయ :** డిజిటల్ యుగంలో సోషల్ మీడియా సమాజంపై చూపుతున్న ప్రభావం, సమాచార ప్రసారంలో వేగం, తప్పుడు ప్రచారం, ఫేక్ న్యూస్, బాధ్యతాయుత జర్నలిజం, ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర వంటి కీలక అంశాలపై విస్తృత చర్చ జరిపేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 8 (బుధవారం) ఉదయం 10 గంటలకు భద్రాచలంలోని అక్షయ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించబడుతుంది.ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి వ్యక్తి జీవితంలో భాగంగా మారిన నేపథ్యంలో, దాని సానుకూల, ప్రతికూల ప్రభావాలు, ప్రజల్లో మీడియా విజ్ఞానం పెంపు, ఫేక్ న్యూస్‌ను గుర్తించే విధానాలు, బాధ్యతాయుత సమాచార వినియోగం, జర్నలిస్టుల పాత్ర, డిజిటల్ మీడియా భవిష్యత్తు వంటి సమకాలీన అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. వి. రమణారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ అంకిత్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ , సబ్ కలెక్టర మృనాల్ శ్రేష్ట , జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ అరుణ్ కుమార్, ఐ టి సి పి ఎస్ పి డి యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్,హెచ్ ఆర్ జి ఎం శ్యామ్ కిరణ్, తదితర ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొని ప్రసంగించనున్నారు.సెమినార్ అనంతరం టియుడబ్లుజే – ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీతో పాటు డివిజన్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడుతుంది.జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జునుమాల రమేష్, కోశాధికారి చీమకుర్తి శ్రీనివాసరావు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

# హలో టీఎంజీఎఫ్ చలో ఈదురుమూడి

## - పెండ్యాల సుమన్ పిలుపు



**వరంగల్, నేటి శుభోదయ :** జూలై 7న ఈదుముడి లో జరుగు మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయలనీ తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్ )రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం సభ్యులకు పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ సందర్భంగా ఈదుముడి లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల మాదిగలు పాల్గొని వర్గీకరణ కోసం అమరులైన అమరులను స్మరించుకుంటూ భవిష్యత్ కార్యచరణకు శ్రీకారం చుట్టాలని వర్గీకరణ ఉద్యమంలో మాదిగలలో ఆత్మగౌరవం సాధించామని పోరాటపటిమ సాధించామని తర్వాతి లక్ష్యం రాజ్యాధికారిమే అని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..1994 జులై 7న ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి వేదికగా ప్రారంభమైన ఎస్సీ వర్గీకరణ (మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణ) ఉద్యమం స్ఫూర్తితో, దశాబ్దాల పోరాటం తర్వాత వర్గీకరణ చట్టం అమల్లోకి రావడాన్ని పురస్కరించుకుని ఈ విజయోత్సవాలు/ఆవిర్భావ సభలు జరుగుతాయి. జూలై 7వ తేదీన ఈదుమూడిలో (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ 'చలో ఈదుమూడి' కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నమని పిలుపునిచ్చారు.ఈదుమూడి గ్రామంలో జులై 7న మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మరియు సంస్మరణ సభ జరగనుంది. ఈ కార్యక్రమంలో మాదిగ జాతి మూలపురుషుడు ఆది జాంబవంతుడు, అరుంధతి దేవి విగ్రహాలతో పాటు మాదిగ అమరవీరుల స్మారక స్థూపానికి శంకుస్థాపన చేయనున్నారు. దీనికి తోడు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సభ కూడా ఇక్కడే నిర్వహించబడుతోంది. కావున అధిక సంఖ్యలో జులై 7న తరలిరావాలని పెండ్యాల సుమన్ విజ్ఞప్తి చేశారు

# ఉచిత కంటి వైద్యం అందించడమే లక్ష్యం.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఖమ్మం, తలకొండపల్లి :** రంగా రెడ్డి జిల్లా తలకొండపల్లిలో..రెండు రోజులుగా విజయవంతంగా కొనసాగుతున్న సుంకిరెడ్డి– మెగా ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు.(2వ)రోజు దాదాపు 600 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా280 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ,180 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ,25 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక,ఆదివారం శిబిరాన్ని సందర్శించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైద్య బృందంతో మాట్లాడి శిబిరం నిర్వహణ,ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు,అనంతరం మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన కంటి వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారి భాగస్వామ్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు, శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరికీ కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు, కంటి శుక్లాల శస్త్రచికిత్స వంటి సేవలను అందిస్తున్నామని చెప్పారు,ప్రతి నిరుపేదకు మా ఉచిత సేవలు అందించి,వారి ఆరోగ్యానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో ఐక్యత ఆరోగ్య భరోసా కార్యక్రమంతో ముందుకు సాగుతున్నామని,ప్రస్తుతం తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య సేవలను తలకొండపల్లితో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఈ నెల 12వ తేదీ (ఆదివారం) వరకు శిబిరం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు,ఇప్పటి వరకు రెండు రోజుల వ్యవధిలో దాదాపు 1,200 మందికిపైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించగా, 600 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు,350 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ చేయగా,46 మంది పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్ కి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు,ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నె వారి సేవలతో కొనసాగుతున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్య సేవలను పొందాలని సూచించారు,ఈ కార్యక్రమంలోసర్పంచ్‌లు శంకర్ నాయక్, కళ్యాణ్ నాయక్, ఉప సర్పంచ్‌లు భాస్కర్, దేరంగుల అనిత విజయ్, రమేష్ యాదవ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,ప్రజాప్రతినిధులు, వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్-త్రివిక్రమ్ సినిమాకు తమిళ సెగ!




యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త చిత్రం సెట్స్ పైకి వెళ్లకముందే పెను వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా కథాంశంపై తమిళనాడు నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తమిళ జాతీయవాద నేత సీమాన్ ఈ చిత్రాన్ని తమ రాష్ట్రంలో నిషేధించాలని డిమాండ్ చేస్తూ తీవ్ర హెచ్చరికలు జారీ చేయడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఇటీవల చిత్ర నిర్మాత నాగవంశీ సోషల్ మీడియాలో ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. "ఉత్తరాదిన పుట్టి, దేశ హృదయంలో రూపుదిద్దుకుని, దక్షిణాదిన పూజలందుకుంటున్నాడు. ఇప్పుడు ఈ కథ విశ్వానికి చెందబోతోంది" అనే వ్యాఖ్యలను దానికి జోడించారు. ఈ సినిమా సుబ్రహ్మణ్య స్వామి (మురుగన్/కార్తికేయుడు) కథ ఆధారంగా తెరకెక్కుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, మురుగన్ ఉత్తరాదిలో జన్మించాడని చెప్పడాన్ని తమిళులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. మురుగన్‌ను తమ ఆరాధ్య దైవంగా, తమిళ సంస్కృతిలో అంతర్భాగంగా భావించే వారు ఈ ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంపై 'నామ్ తమిళ్ కట్చి' పార్టీ అధినేత సీమాన్ ఘాటుగా స్పందించారు. తమిళుల చరిత్రను వక్రీకరించి, వారిని కించపరిచేలా సినిమా తీస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఎన్టీఆర్, త్రివిక్రమ్ సహా చిత్ర బృందాన్ని హెచ్చరించారు. శాంతిభద్రతల దృష్ట్యా, తమిళుల మనోభావాలను గౌరవించి ఈ సినిమా తెలుగు, తమిళ వెర్షన్లను రాష్ట్రంలో నిషేధించాలని ఆయన తమిళనాడు ప్రభుత్వాన్ని, థియేటర్ల యజమానులను కోరారు. "తమిళమే మురుగన్, మురుగనే తమిళం. ఈ రెండూ విడదీయరానివి" అని ఆయన స్పష్టం చేశారు. జూన్ 29న ఈ ప్రకటన వచ్చినప్పటి నుంచి సోషల్ మీడియాలో ఈ వివాదం నడుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ఇంకా చిత్రీకరణ దశకు చేరుకోలేదు. ఈ వివాదంపై చిత్ర బృందం నుంచి ఇంతవరకు ఎవరూ అ ధికారిక ంగా స్పందించలేదు.

# చిరంజీవి వ్యాఖ్యలపై రాజేంద్రప్రసాద్ స్పందన



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ పురస్కారాన్ని ఇటీవలే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్న ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్, ఈ గౌరవంపై తన మనోభావాలను పంచుకున్నారు. అడిగి తీసుకుంటే అది 'భిక్ష' అవుతుందని, అడగకుండా ఇస్తేనే ఆ పురస్కారానికి అసలైన విలువ, గౌరవం ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు.ఈ పురస్కారం తనకు ఆలస్యంగా లభించినప్పటికీ, దాని కోసం తాను ఎప్పుడూ పాకులాడలేదని రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. విజయ చాముండేశ్వరి బ్యానర్‌పై 'మేడమ్', 'రాంబంటు' వంటి చిత్రాలను నిర్మించినప్పటి అనుభవాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. 'రాంబంటు' సినిమా వల్ల వచ్చిన నష్టాల కారణంగా అన్నపూర్ణ స్టూడియోస్ సమీపంలోని తన అర ఎకరం భూమిని అమ్ముకోవాల్సి వచ్చిందని వివరించారు. తన నిర్మాణంలో వచ్చిన ఒక చిత్రంలోని మహిళా పాత్రకు ప్రత్యేక జ్యూరీ అవార్డు దక్కడం వెనుక అక్కినేని నాగేశ్వరరావు ప్రోత్సాహం ఎంతో ఉందని స్మరించుకున్నారు. దక్షిణాది కళాకారులకు పురస్కారాలు ఆలస్యంగా వస్తున్నాయంటూ నటుడు చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై రాజేంద్రప్రసాద్ ఆచితూచి స్పందించారు. "చిరంజీవి ఏ సందర్భంలో ఆ వ్యాఖ్యలు చేశారో నాకు తెలియదు. అయితే, ప్రతి విషయాన్ని ప్రతికూల కోణంలోనే చూడాల్సిన అవసరం లేదు" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఐదు తరాల నటీనటులతో కలిసి పనిచేయడం తన అదృష్టమని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటితరం దర్శకులు సైతం తన కోసం ప్రత్యేకంగా పాత్రలను సృష్టిస్తుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తాను నటించిన ఆంగ్ల చిత్రం 'క్విక్ గన్ మురుగన్'కు సీక్వెల్ తీసే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు దశాబ్దాలుగా ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పద్మశ్రీ పురస్కారం లభించింది.

# 'జూలై 10న మనవాడు కొడుతున్నాడు'!

## - అఖిల్ 'లెనిన్'పై నాగార్జున ధీమా..



తిరుపతిలో 'లెనిన్' చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున, తన తనయుడు అఖిల్ అక్కినేని నటనపైనా, సినిమా విజయంపైనా పూర్తి ధీమా వ్యక్తం చేశారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జూలై 10న రాబోతున్న ఈ సినిమాతో 'మనవాడు కొడుతున్నాడు' అంటూ అభిమానుల్లో జోష్ నింపారు. తన ప్రసంగంలో సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ఆయన పంచుకున్నారు. అఖిల్ నటన గురించి నాగార్జున మాట్లాడుతూ, "ఇప్పటివరకు ఎక్కువగా అర్బన్ నేపథ్యం ఉన్న సినిమాలు చేసిన అఖిల్, ఈ సీమ మట్టి కథకు సరిపోతాడా అని మొదట కొంచెం భయపడ్డాను. కానీ సినిమా చూశాక నా అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. నేను కాదు, మీరందరూ ఆశ్చర్యపోతారు. సినిమాలో మీకు అఖిల్ కనపడడు, కేవలం లెనిన్ మాత్రమే కనిపిస్తాడు. ఆ పాత్రలో అఖిల్ పూర్తిగా లీనమైపోయాడు. లెనిన్ స్నేహాన్ని, ప్రేమను, పగను ప్రేక్షకులు ప్రేమిస్తారు. ఇంటికి వెళ్లేటప్పుడు లెనిన్‌ను తమతో పాటు తీసుకువెళతారు" అని అన్నారు. ఈ చిత్రాన్ని 'సీమలో జరుగుతున్న మహాభారతం'గా ఆయన అభివర్ణించారు. సినిమా కథ తనను ఎలా ఆకర్షించిందో వివరిస్తూ, "దర్శకుడు నందు మురళీ కిశోర్ అబ్బూరు కథ చెప్పడానికి వచ్చినప్పుడు, ఇది శ్రీరామాపురంలో జరిగే కథ అని చెప్పారు. శ్రీరామాపురం మా నాన్నగారు (అక్కినేని నాగేశ్వరరావు) పుట్టిన ఊరు కావడంతో నాకు వెంటనే ఒక సెంటిమెంట్ కలిగింది. ఆ ఆసక్తితో కథ విన్నాను. కథలో ఎన్నో మలుపులు, రకరకాల పాత్రలు చాలా ఆకట్టుకున్నాయి. ప్రేమకు మించిన భావోద్వేగం లేదు. ప్రేమ కోసం యుద్ధాలు జరిగాయి, రాజ్యాలు కూలిపోయాయి. 'లెనిన్'లో కూడా అలాంటి ఓ గొప్ప ప్రేమకథ ఉంది" అని నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా చిత్రబృందాన్ని నాగార్జున ప్రత్యేకంగా అభినందించారు. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే పోషించిన భారతి పాత్ర గురించి మాట్లాడుతూ, "భారతి ఈ సినిమాకు హార్ట్‌బీట్. ఆ అమ్మాయి కోసం ఎన్ని యుద్ధాలైనా చేయొచ్చు, అంత బాగా చేసింది" అని ప్రశంసించారు. అలాగే, నటులు శివాజీ, బ్రహ్మాజీ, సునీల్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. శివాజీ అన్నపూర్ణ స్టూడియోస్ నుంచే ఎదిగాడని, బ్రహ్మాజీతో 'చైన్' (శివ సినిమా) నుంచి ప్రయాణం సాగుతోందని అన్నారు. అప్పటి నుంచి బ్రహ్మాజీ జెన్ జీ గానే ఉన్నాడంటూ నాగ్ చమత్కరించారు.

# ఘనంగా ప్రారంభమైన నార్నే నితిన్ కొత్త సినిమా..



యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది, యువ హీరో నార్నే నితిన్ తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాకు #NN5 అనే వర్కింగ్ టైటిల్‌తో హైదరాబాద్‌లో ఆదివారం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ చిత్రంలో నితిన్ సరసన ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. 'బుట్టబొమ్మ' ఫేమ్ అనిఖా సురేంద్రన్, కన్నడ నటి మేఘా శెట్టి కథానాయికలుగా ఎంపికయ్యారు. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ముహూర్తపు షాట్‌కు నిర్మాత వెంకట్ కె. నారాయణ క్లాప్ కొట్టగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. కళ్యాణ్ శంకర్ తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తుండగా, 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలకు పనిచేసిన సెంథిల్ కుమార్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించనుండటం విశేషం. పూజా కార్యక్రమాల అనంతరం చిత్ర యూనిట్ త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని ప్రకటించింది. ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులు హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కల్యాణ్ రామ్ బర్త్‌డే ట్రీట్.. 'వెంకీ-అనిల్ రావిపూడి' మూవీ నుంచి ఫస్ట్‌లుక్ విడుదల!




నందమూరి కల్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. విక్టరీ వెంకటేశ్, కల్యాణ్ రామ్ కలిసి నటిస్తున్న భారీ మల్టీస్టారర్ సినిమా (#VenkyAnil5) నుంచి స్పెషల్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో కల్యాణ్ రామ్ పూర్తి సంప్రదాయ గెటప్‌లో పంచెకట్టుతో కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదికగా కల్యాణ్ రామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఓ భావోద్వేగ పోస్ట్ చేశారు. "నా మొదటి సినిమా 'పటాస్'కు అవకాశం ఇచ్చి, ఒక కొత్త దర్శకుడిని నమ్మిన నా మొదటి హీరో, నా బెస్ట్ బడ్డీ కల్యాణ్ రామ్‌కు థ్యాంక్స్. ఈ సినిమాలో ఆయన్ను కొత్త అవతారంలో చూపించబోతున్నందుకు ఎగ్జైటింగ్‌గా ఉంది" అని పేర్కొన్నారు. అంతేగాక ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను 2027 సంక్రాంతి పండుగకు థియేటర్లలోకి తీసుకురానున్నట్లు అనిల్ రావిపూడి అధికారికంగా ప్రకటించారు. 'పటాస్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడం, దీనికి విక్టరీ వెంకటేశ్ కూడా తోడవడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. షైన్ స్క్రీన్స్, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేశ్, కృతి శెట్టి కీలక పాత్రలు పోషిస్తుండగా, జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620